

# నేడు వామన అవతారము

-నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 27, డిసెంబర్ 2022 | 16 పేజీలు



2 లో..

# చక్ర బంధంలో.. భద్రాద్రి

మూడంచల భద్రతల నడుమ రాష్ట్రపతి పర్యటన

2వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

రాష్ట్రషపతి పర్యటనకు సర్వం సిద్ధం

సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేద్దాం

అధికారులు ప్రతి నిమిషం అప్రమత్తతో ఉండాలి

విధులకు హాజరయ్యేఅధికారులు ఆర్టీపిఆర్ కరోనా పరీక్షలు చేయించుకోవాలి

ప్రజలు అత్యవసర సమయాలలో 100ను సంప్రదించండి

జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా.వినీత్

## రేపు ఎన్ఆర్జీ దళాల ఆధీనంలోకి భద్రాద్రి



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంకు సుమారు 40 సంవత్సరాల తరువాత విచ్చేస్తున్న భారత అత్యున్నత హోదా కలిగిన ప్రథమ పౌరురాలు ద్రౌపతిముర్మ రేపు రానున్న సందర్భంగా భద్రాచలం, సారపాక గ్రామాలు ఎన్ఆర్జీ (నేషనల్ రిజర్వ్ గార్డ్స) ఆధీనంలోనికి తీసుకోవడం జరుగుతుంది. భద్రాచలంలోని రాష్ట్రపతి పర్యటన ప్రదేశాల చుట్టూ భారికేడ్స్‌తో రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయడం



2లో...

# ఎన్నికలప్పుడే పొత్తులపై చర్చ

బీజేపీతో పోరాడే పార్టీలకు కమ్యూనిస్టుల మద్దతు

మునుగోడు ఫలితం కమ్యూనిస్టుల ప్రాధాన్యతను చాటింది

వ్యవసాయ కార్మిక సంఘం సభలను విజయవంతం చేయాలి

మీడియా చిట్‌చాట్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం, డిసెంబర్ 26, ప్రభాతవార్త ః**
బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టు పార్టీల ప్రధాన ఎజెండా అని, దాన్ని బట్టే ఎన్నికల్లో పొత్తులు ఉంటాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీజేపీతో పోరాడే పార్టీలకు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందన్నారు. బీజేపీతో పోరాడినంత కాలం టీఆర్ఎస్‌కు మద్దతు ఉంటుందన్నారు. ఖమ్మంలోని ఓ రెస్టారెంట్‌లో సోమవారం మీడియా చిట్‌చాట్‌లో తమ్మినేని మాట్లాడుతూ.... తమ పార్టీ రాష్ట్రంలో 9 నియోజకవర్గాలపై కేంద్రీకరించిందన్నారు. దీనిలో నాలుగు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయన్నారు. బీజేపీ ఒత్తిడి, బెదిరింపులకు తలొగ్గే కొందరు నేతలు పార్టీలు మారుతున్నారన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అయి ఉండి సీట్లు ఎన్ని వచ్చినా అధికారం తమదే అని అమిత్ షా ప్రకటిస్తుండటం నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం నిబద్ధత లేకుండా బీజేపీ వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలోనూ 20సీట్లకు పైగా వస్తే అధికార పగ్గాలు బీజేపీ చేపట్టే అవకాశం ఉందనే ప్రచారం



16లో...

# బీఆర్ఎస్ గీత దాటలేదు

-రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నా

-పాయం కూడా పోటీలో ఉంటారు

-ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి





# బడుగుల బతుకుల్లో అరుణోదయం.. నాగన్న పాట

ప్రొఫెసర్ ఖాశీం

**ఖమ్మం, డిసెంబర్ 26, ప్రభాతవార్త ః**
అరుణోదయం నాగన్న పాట ప్రజల చేతిలో ఆయుధమని ఉస్మానియా యూనివర్శిటీ ప్రొపెసర్ ఖాసీం అన్నారు. సోమవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నాగన్న పోరుపాట సమీక్ష అభినంద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరుస పాట అనే దానికి పునాది రాగం.. ఆ రాగం నాగన్న పాట అన్నారు. ప్రజా ఉద్యమంలో పాటతో ప్రజల హృదయాల్లో నిలిచిన నాగన్న ధన్యుడన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమాలను బతికిస్తే ప్రజా సమస్య పరిష్కారం అవుతాయని తెలిపారు. లోక కవి అందెశ్రీ మాట్లాడుతూ.... నాగన్న చైతన్యం.. నాగన్న పోరాట

2వ పేజీలో...

నాగన్న నిబద్ధత భావితరాలకు ఆదర్శం
: విమలక్క

అరుణోదయ నాగన్నకు ఘన సన్మానం

హాజరైన అందెశ్రీ, జయరాజ్, యోచన, యశ్‌పాల్



# చక్రబంధంలో భద్రాద్రి

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతుందని, 2 వేలమంది పోలీసులతో మూడంచల భద్రత నడుమ రాష్ట్రపతి పర్యటన జరగనుంది. బుధవారం ఉదయం 7 గంటల నుండి భద్రాద్రి చక్రబంధంలో బంధించబడుతుంది. ఇప్పటికే పర్యటనకు సంబంధించిన అన్ని పనులను అధికార యంత్రాంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా.వినీత్ రాష్ట్రపతి పర్యటనకు సంబందించిన ప్రదేశాలను సోమవారం క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి హెలీకాప్టర్ ద్వారా రాజమండ్రి నుండి నేరుగా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ పాఠశాల మైదానంకు చేరుకోనున్నారు. దీని సందర్భంగా ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా ట్రైల్ రన్ నిర్వహించి జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక భద్రాచలం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రాష్ట్రపతి పర్యటనలో పాల్గొను అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ .. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు విధులు కేటాయించిన అధికారులు 27వ తారీకు ఉదయం 11 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు. కేటాయించిన విధులను పూర్తి చేసి అధికారులు సంసిద్ధతగా ఉండాలని చెప్పారు. విధులు కేటాయించిన అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలలో విధులలో సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. దేవాలయంలో షామియానాలు, కార్పెట్ వేయాలని చెప్పారు. దేవాలయంలో గ్రీన్ రూము సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమని అధికారులు ప్రతి నిమిషం ఎంతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. స్వామివారి ప్రత్యేక పూజలు అనంతరం వీరభద్ర ఫంక్షన్ హాల్‌కు చేరుకుంటారని తెలిపారు. తదుపతి వర్చువల్ ద్వారా మహబూబాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలలో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించనున్నారని అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అంబులెన్సులు, ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయు విధంగా చర్యలు చేపట్లాని, ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని ఆయన విద్యుత్ అధికారులకు సూచించారు. అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఎస్టిన్ గ్విష్‌లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. పాసులు లేని వ్యక్తులను అనుమతించవద్దని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా ఆర్టీపిఆర్ కరోనా పరీక్షలు చేపించుకోవాలని తెలిపారు. అతిథులను గైడ్ చేయుటకు నియమించిన లైజన్ అధికారులను సంసిద్ధంగా ఉండాలని సూచించారు. మన జిల్లాకు అతిథులు వస్తున్నారని ఎలాంటి లోటుపాట్లు రాకుండా అందరం సమన్వయంతో పని చేసి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆంక్షలు ఉన్నాయని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

**–2 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**

**–జిల్లా ఎస్పీ డా.వినీత్**

రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి మూడెంచల సెక్యూరిటిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా 2వేల మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి ఇప్పటికే ఏ స్థాయి అధికారులు ఎక్కడెక్కడ విధులు నిర్వహించాలో కేటాయించడం జరిగిందని తెలిపారు. హెలిప్యాడ్, ఐటిసి, దేవాలయం, వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో విధులు కేటాయించిన సిబ్బంది ఆ ప్రాంతాల్లోనే ఉండాలని చెప్పారు. 28వ తేదీ ఉదయం 7 గంటలకే కేటాయించిన విధులకు హాజరు కావాలని ఆయన సూచించారు. 8 గంటల నుండి రాక పోకలు పటిష్ట నియంత్రణ ఉంటుందని చెప్పారు. అధికారులు బాధ్యతగా కేటాయించిన ప్రాంతాల్లో విధులకు హాజరు కావాలని చెప్పారు. గుర్తింపు కార్డులు జారీ చేసిన వారిని మాత్రమే అనుమతిస్తామని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను అనుమతించమని, పటిష్ట బాందోబస్తు ఉంటుందని ఆయన తెలిపారు.ప్రజలకు ఏదైనా అత్యవసరమైన సమస్య ఉత్పన్నం అయితే నిరంతరం పోలీసులు అందుబాటులో ఉంటారని, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందవచ్చునని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలప్పుడే పొత్తులపై చర్చ

(మొదటి పేజీ తరువాయి..)

సాగుతోందని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు తమ్మినేని తనదైన శైలిలో స్పందించారు. ఎన్ని సీట్లు వచ్చినా కావాల్సినంత మందిని కొనుగోలు చేసే శక్తి ఆ పార్టీ దగ్గర ఉందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు కమ్యూనిస్టుల ప్రాధాన్యం చాటాయన్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం లేకున్నా బలమైన నేతలను ఆ పార్టీ వైపు లాక్కుని వారి బలాన్ని తమ బలంగా చూపుతోందన్నారు. మునుగోడులో బీజేపీకి లభించిన ఓట్ల కన్నా రాజగోపాల్‌రెడ్డికి వ్యక్తిగతంగా వచ్చిన ఓట్లే ఎక్కువన్నారు. కమ్యూనిస్టు పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలుండవని పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్నారు. తాను పాలేరు నుంచో.. ఖమ్మం ఎంపిగానో పోటీ చేస్తున్నాననేది ప్రచారం మాత్రమేనని తెలిపారు. తాను ఏమి చేయాలనేది తమ పార్టీ నిర్ణయిస్తుందన్నారు. బీజేపీ మతోన్మాదాన్ని అత్యంత వేగంగా వ్యాప్తి చేస్తోందని, దీనిని అడ్డుకునేందుకు కమ్యూనిస్టు పార్టీలు ప్రత్యేక వ్యూహ రచనతో ముందుకెళ్ళున్నాయన్నారు. లౌకికతత్వం బలంగా ఉన్న ప్రాంతాల్లోనూ మతం సెంటిమెంట్ పులుముతోందన్నారు. ఒకప్పుడు కులమతాలకు అతీతంగా వేడుకలు చేసిన చోట కూడా ఇప్పుడు బీజేపీ మతం చిచ్చు పెట్టగలుగుతుందన్నారు. ఎన్నికలప్పుడే పొత్తులపై చర్చ అని, ఇప్పటి నుంచే దానిపై చర్చ అవసరమన్నారు. బీజేపీ పోరాటం విషయంలో తమ పంథా యదావిధిగ కొనసాగుతుందన్నారు.

**– వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయాలి**

29నుండి 31వ తేదీ వరకు ఖమ్మంలో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ మహాసభల్లో భాగంగా 29న నిర్వహించే బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరౌతారని అన్నారు. సుమారు 25వేల మందితో పెవిలియన్ గ్రౌండ్ నుంచి బహిరంగ సభా స్థలి ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం వరకు సాయంత్రం 3గంటలకు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సభల ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మహాసభలు బహిరంగసభ విజయవంతానికి తోడ్పాటును అందించాల్సిందిగా కోరారు. ఈ చిట్‌చాట్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల బతుకుల్లో అరుణోదయం.. నాగన్న పాట

(మొదటి పేజీ తరువాయి..)



ప్రతిమ నేటి తరానికి ఆదర్శమని మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా నాగన్న పాటతో మరింత పదును పెట్టారన్నారు. నాగన్న బలం పాట అని, ఆయన పాట ఉద్యమాలకు మార్గదర్శం అయిందని తెలిపారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలించిందన్నారు. అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు విమలక్క మాట్లాడుతూ.... నాగన్న పాటలు ఆచరణీయమన్నారు. కవి రచయిత డాక్టర్ సీతారాం, తిరుమల, జీవన మాట్లాడుతూ.. చరిత్రలో ఉద్యమాలకు ఆయన పాటలు ఒక ముద్రగా నిలిచిపోతాయని తెలిపారు. ప్రకృతికవి జయరాజు, అంబటి నాగన్న, ద్రావిడ బహుజన సమాజ్ వ్యవస్థాప అధ్యక్షులు డా॥ జిలకర శ్రీనివాస్, సాంస్కృతిక సామూహిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్,కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్, యశ్‌పాల్, సృజన, సాకి, యోచన, ఏపూరి సోమన్న, టీ వెంకన్న, చుక్క రామనర్సయ్య, గోరటి రమేష్, సాంబరాజు యాదగిరి, కాకి భాస్కర్, తాళ్ళూరి వేణు, అడ్వకేట్ తిరుమల్, వి వెంకటేశ్వర్లు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు. వసంతరావు తదితరులు పాల్గొన్నారు.







## గుండెపోటుతో సీనియర్ ఆటో డ్రైవర్ మృతి

*చంద్రుగొండ, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



గుండెపోటుతో సీనియర్ ఆటోడ్రైవర్ మహ్మద్ షౌకత్ (45) మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ గ్రామానికి చెందిన మహ్మద్ షౌకత్ సోమవారం తెల్లవారు జామున తీవ్ర గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య సైనాస్ బేగం, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత 30 సంవత్సరాల నుంచి ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ అందరితో చలాకీగా ఉంటూ మంచిపేరు తెచ్చుకున్నాడు. ఆయన మరణించిన విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ నాయకులు ఆయన మృతికి సంతాపంగా ఆటోలు బంద్ నిర్వహించారు. షౌకత్ మృతదేహానికి జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు బాబు, మేడా మోహన్‌రావు, సూర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అద్యక్షుడు దారం గోవిందరెడ్డి, వారాది సత్యనారాయణ, ఇనుముల పిచ్చయ్య, మజీద్, షమీ హుస్సేన్‌లు నివాళులర్పించారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని నోముల రామిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరిచాంచారు. అనంతరం ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు కుంజా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ఎందరో పోరాట వీరుల త్యాగాలు, పార్టీని ఉన్నత స్థాయిలో ఉంచిందని, ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి పేద వాడి శ్రమ దోపిడీ కాకుండా శ్రామికులను సమీకరించి యూనియన్‌లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసిన పార్టీ సీపీఐ అని ఆయన గుర్తుచేశారు. రానున్న ఆర్థిక అసమానతల పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ ఎంతో అవసరమని దానికి ప్రజల మద్దతు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, రాంబాబు, అన్నె శ్రీనివాసరెడ్డి, రాజకొండ సురేష్, కొర్సా రమేష్, పాయం రాజు, కొర్సా చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ప్రయత్నంలోనే ఐఇఎస్ సాదించిన నున్నా భరత్

*తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 26*



మండల పరిధిలోని గోపాలపటకు చెందిన నున్నా బరత్ తొలి ప్రయత్నంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన దేశ వ్యాప్త ంగా పరీక్షల్లో ఐఇఎస్ నెగ్గి ఖమ్మం జిల్లాకే వన్నెతెచ్చారు. లక్ష మందిక పైగా పోటీపడ్డ ఈ అఖిల బారత సర్వీసులో 48వ ర్యాంకర్‌గా నిలిచారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఖమ్మం జిల్లా నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన బరత్ ఎన్నికకావడం పట్ల అభనందనలు వెలులవెత్తుతున్నాయి. ఆయన తండ్రి నున్నా వెంకట కృష్ణారావు, జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు తల్లి పద్మ గృహిణీ, బరత్ తొలినుండి ఇంజనీరింగ విద్యలో ప్రతిబ కనబరుస్తూ వచ్చారు. ఉస్మానియా యూనివర్శిటి నుండి బిటెక డిస్టింక్షన్ లో ఉతీర్ణులు కాగా ఐఐటి ఖంగ్‌పూర్ లో ఎంటెక్‌లో డిస్టింక్షన్‌లోనే ఉత్తీర్ణులయ్యారు. తోలి ప్రయత్నంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అఖిలబారత సర్వీస్ ఐఇవ్‌స్‌లో 48వ ర్యాంకు సాదించి ఎన్నిక కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం. ప్రస్తుతం మేడ ఈజీ న్యూడిల్లీ సంస్థలో సెంటర్ కంటెంట డెవలపర్‌గా పనిచేస్తున్న భరత ప్రాధమిక విద్యాబ్యాసం ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు వివిసి పబ్లిక స్కూల్ ఖమ్మంఓ జరిగింది. నున్నా భరత్ ఐఇఎస్‌కు ఎన్నిక కావటం పట సర్వత్రా హర ్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా ఆప్ జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమలరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహనరావు, నాయకులు నున్నా పెద్ద తిరుమలరావు, చిన్న తిరుమలరావు, అభినందించారు.

## ప్యాక్ సిబ్బందికి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయడం అభినందనీయం

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 26*



సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బందికి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయడం పట్ల డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, గంగదేవిపాడు సొసైటీ పాలకవర్గం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ ్ఞతలు తెలిపారు. సోమవారం గంగదేవిపాడు సంఘ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘ సిబ్బందికి హెచ్ ఆర పాలసీ అమలు చేసేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 44 జివో ద్వారా సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎంతో ఉపయోగం జరుగుతుందన్నారు. అనంతరం సొసైటీల్లో డైరక్టర్‌గా ఉన్న మేక ముత్తయ్య ఇటీవల మృతి చెందగా ఆయన స్తానంలో కో ఆప్షన్ సభ్యులుగా ఉన్న ఉప్పన వెంకటరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంటు తూము వీరభద్రరావు, డైరక్టర్లు తొండపు ఆంజనేయులు, అనుమోలు బుద్ధిసాగర్, నల్లమల కృష్ణయ్య, సొసైటీ సిఈవో సరికొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన సీతక్క

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆనాడు నైజాం నవాబ్‌తో కొమరంభీం పోరాడిన పోరాటస్పూర్తిని ఆదర్శంగా తీసుకొని తమహక్కుల సాధనకోసం ఆదివాసీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని ములుగు శాసనసభ్యురాలు ధనసరి సీతక్క అన్నారు. సోమవారం తుడుందెబ్బ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరంభీం విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, తుడుందెబ్బ, ఆదివాసీ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించింది. ఆదివాసీ ప్రజలు భారిసంఖ్యలో పాల్గొని సీతక్కకు తొలుత పూలతో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అనంతరం స్థానిక నెహ్రు సెంటర్ నుండి డిజె, డప్పు చప్పుడులతో విగ్రహం వరకు నిర్వహించిన ప్రదర్శనలో వారితో పాటు



నడుచుకుంటువెళ్ళారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఆమే మాట్లాడుతు అన్నిరంగాలలో వెనుకబాటుతనానికి గురై అడవుల్లో దుర్బరమైన జీవితాలను గడుపుతున్న ఆదివాసీల కోసం ఆనాడు కాకతీయుల కాలంలో సమ్మక్క సారలమ్మ,లు పోరాటాలు చేసి ఆమప్రాణాలు ఆర్పించారని, నైజాం నవాబ్ నియంత పాలనను వ్యతిరేకంగా బెబ్బిలిలా గాండ్రిస్తు తరిమిని పోరాటయోధుడు కొమరంభీంని అన్నారు. ఏండ్లు గడుస్తున్నాయని, ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీ హక్కులను పటిష్టంగా అమలు చేయక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని సూచించారు. అటవీహక్కు చట్టాలను సమగ్రంగా అమలు చేయకుండా పోడును కొట్టుకొని చదను చేసుకొని ఎన్నో యేండ్ల నుండి భూములను సాగుచేసుకుంటున్నారని, సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వకుండా భూమినే నమ్ముకొన్న సాగుదారులను అటవీభూముల నుండి గెంటివేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నారన్నారు. వందల ఎకరాలలో ఫాంహౌజ్ కట్టి విలాసజీవితాన్ని అనుభవిస్తు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమే మండిపడ్డారు. తమస్వలాభంకోసం రాజ్యాంగాన్ని మార్చి కార్పోరేట్ సంస్థలకు అడవిసంపధను కట్టబెట్టాలని ప్రభుత్వం కుట్రలు చేసు ్తందని, తమహక్కుల పరిరక్షణ కోసం కొమరంభీం పోరాటాలను స్పూర్తిగా తీసుకొని ఆదివాసీలు పోరాటాలకు నడుంబిగించి ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని సీతక్క పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు, మద్దివంచ సర్పంచులు వట్టం జానకీరాణి, కుషినిబాబుపాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## జాస్తిపల్లిలో ఇంటింటా ప్రచారం



*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఆ సంఘం నేతలు దుగ్గి కృష్ణ, ఉప్పతల వెంకన్న, రాయల వెంకన్న, రాయల సత్యనారాయణలు ఈ నెల 29న ఖమ్మంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయ్ హాజరౌతున్నందున ప్రజలు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## గాయపడి చికిత్స పొందుతున్నరైతు

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో రైతు గోకినపల్లి జానయ్య యంత్రంతో వరిపొలం కోయిస్తుండగా ప్రమాదవశాత్తు సోమవారం తీవ్రంగా గాయపడ్డారు.కాలుకు బలమైన గాయం అయిన సమాచారంను తెలిసిన వెంటనే తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ బాధిత రైతును వైద్యశాలకు వెళ్ళి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని కోరారు.

## టీఎస్‌పీఇయు-1535 యూనియన్ ఏర్పాటు



*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

టీఎస్ఎన్‌పిడీసీఎల్ కంపెనీ నాయకులు టీఆర్‌వికేఎస్ కంపెనీ పదవులకు రాజీనామా చేసి నూతనంగా యూనియన్ టీఎస్‌పీఈయు-1535ని ఏర్పాటు చేశారు.టీఎస్‌పీఈయు- 1535 సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్ ఆధ్వర్యంలో పలువురు ఆ యూనియన్‌లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్‌లో చేరిన వారిలో నాయకులు బీవిఎస్ మూర్తి, ముడిక శ్రీనివాస్ యాదవ్, ఎస్‌వివి ప్రసాద్, జేఏవో లక్ష్మీ, శెట్టి నాగయ్య, ఎస్ఎస్ఆర్ రాజు, బత్తుల సత్యనారాయణ, ఎం.సురేష్, ఎంఆర్టీ జి శివరామకృష్ణ, ఎంఆర్టీ యు నాగేశ్వరరావు, ఎల్ఐ బి.కృష్ణయ్య పీసీఏ ఆధ్వర్యంలో 10మంది స్పాట్ బిల్లింగ్ కార్మికులు హాజరైయ్యారు.ఈ సంఘం ఎన్‌పిడీసీఎల్ కంపెనీ అధ్యక్షునిగా బీవిఎస్ మూర్తి, కంపెనీ అధ్యక్షునిగా ముడిక శ్రీనివాస్‌యాదవ్‌ని సెంట్రల్ కమిటీ అధ్యక్షులు వజీర్ కార్మికులకు పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ సెక్రటరీ డి.రాధాకృష్ణ, జెన్‌కో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.లవకుమ్, కేటీపీఎస్ రీజనల్ సెక్రటరీ ధానయ్య, కెటీపీపీ నాయకులు అజీజ్‌ఖాన్, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారని కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్‌యాదవ్ సోమవారం వెల్లడించారు.

## ఈజీఎస్ పనుల్లో పాలొనేవారు పేర్లను నమోదు చేసుకోవాలి

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో పాల్గొనే వారు మంగళవారం ఉదయం 11గంటలకు గ్రామ పంచాయితీ ఆఫీస్‌లో ఆధార్ కార్డు జిరాక్స్, జాబ్ కార్డు జిరాక్స్‌ను అందజేయాలని కోరారు.ఆయా జిరాక్స్‌లు ఇచ్చిన వారు మాత్రమే 100రోజులు పనికి పోయే అవకాశం ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ లూసీ కోరారు.




## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును సోమవారం అశ్వాపురంకు చెందిన గోగినపల్లి సైదులుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, యువజన విభాగం మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్, గొల్లగూడెం బీఆర్ఎస్ పార్టీ శాఖా అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్, సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం మైన్ వద్ద అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్‌గ్రౌండ్ మైన్ వద్ద అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సోమవారం రక్షణ కమిటీ సమావేశంలో సభ్యులు కోరారు. ఈ సమావేశంలో పలు అంశాలపై గని అధికారులతో రక్షణ కమిటీ సభ్యులు మాట్లాడారు. అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో గని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, రక్షణ అధికారి మధుబాబు, భరత్, విజయ్‌పాల్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, తేజేష్, బాణాల ప్రసాద్, కారం శ్రీనివాస్, గంగారం, పాండు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను కార్యకర్తలు విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం

పినపాక ప్రభాతవార్త:

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిసెంబర్ 28న జరిగే నేపథ్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాధం సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాట ఉచేయడంన జరిగింది అని అన్నారు. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ రమేష్, కొంబత్తినీ శ్రీనివాసరావు, పొనుగోటి చంద్రరావు, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, యువజన నాయకులు చందా వరప్రసాద్, కొమరం చంటి, పడిగ సాయి, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసిన పొంగులేటి

### -మొండికుంటలో ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం,డిసెంబర్26,ప్రభాతవార్త.

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలో పలువురు బాధితులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. తొలుత మొండికుంట చేరుకున్న ఆయనకు పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. మొండికుంట ఎంపీటీసీ గృహంలో అల్పాహారం అనంతరం మల్లెలమడుగులో ఇటీవల మరణించిన కనకబండి సైదమ్మ, నెల్లిపాకబంజరలో మృతిచెందిన లంకా సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. నెల్లిపాకలో ఇటీవల



బైక్‌ప్రమాదంలో గాయపడిన పర్శికబోయిన రాధాకృష్ణను, బీజీకొత్తూరులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పులమాద్రి వెంకటేశ్వర్లు, పక్షవాతంతో బాధపడుతున్న గొర్రె నర్సింహారావును పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్, ఎస్కే ఖదీర్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, ఒరుగంటి రమేష్, వీరమాచినేని రాజశేఖర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు కుమ్మరి బిక్షపతి, పులసాని రాంరెడ్డి, చిట్యాల సత్యం, చెన్నూరి వీరభద్రం, తెల్లం వీరభద్రం, చుంచు ఏకాంబరం, పూజల రవి, రాగం మల్లయ్య, తూము వీరరాఘవులు, దేవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పినపాక మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన కొడెం అన్నపూర్ణం, కొడెం నర్సింహారావు, వారా శంకర్, ఎల్లబోయిన జనార్ధన్‌లతోపాటు 10 కుటుంబాలకు వారు బీఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో చేరారు. ఆయన అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఎగ్గడి శ్రీరామమూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కంది సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో ఒత్తిడికి గురి చేస్తున్నారు

### -టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీకి ఓసీ-2 కార్మికుల ఫిర్యాదు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:

విధుల్లో ఒత్తిడికి గురి చేస్తున్నారని, కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా అత్యవర సమయాల్లో లీవ్ అడిగితే మంజూరు చేయడంలేదని, విధులకు హాజరు కాకుంటే వార్నింగ్ లెటర్స్ ఇస్తున్నారని పీకే ఓసీ–2 అధికారులపై ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ నాయకుల వద్ద కార్మికులు ఆవేధన వ్యక్తం చేశారు. సోమవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు బ్రాంచి కమిటీ నాయకులతో కలిసి పీకే ఓసీ–2 సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గని అధికారులు అనేక రకాలుగా తమను ఇబ్బందులు పెడుతున్నారని బ్రాంచి కమిటీ దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన సమస్యలను ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, మల్లిఖార్జున్, మాదాసు శ్రీనివాస్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వర్గాలకు అండగా ఎర్ర జెండా

### -అధికారం ఉన్న లేకున్న మేము పేదల పక్షాన నిలబడతాం

### -సీపీఐ 98వ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:

నిరుపేద ప్రజలకు, కార్మిక వర్గానికి అండగా ఎర్రె జెండా నిలుస్తుందని, వారి హక్కులు, అభ్యున్నతి కోసం సీపీఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు.



ఆయన సోమవారం మణుగూరు మండలం, పట్టణంలో సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తపై పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అంతరాలు లేని సమాజం, సమానత్వం కోసం, దున్నేవాడికే భూమి అనే నినాదంతో సీపీఐ అనేక భూ పోరాటాలు నిర్వహించిందన్నారు. అధికారం ఉన్న లేకున్న నిరుపేదల పక్షాల నిలబడతామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. తొలుత సీపీఐ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. మండలం, పట్టణంలో సుమారు 45 చోట్ల సీపీఐ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, సోందె కుటుంబరావు, జంగం మోహన్‌రావు, లక్ష్మీనారాయణ, అక్కి నర్సింహారావు, సర్వర్, వీరస్వామి, తోట రమేష్, రాజు, వీరయ్య, వీరభద్రం, సతీష్, లక్ష్మయ్య, సత్యం, వెంకటేశ్వర్లు, రాజబాబు, కృష్ణ, బిక్షం, రఘువరన్, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రపతికి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశి సందర్భంగా నాలుగు రోజుల రాష్ట్రపర్యటనకు విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ముక్కోటి వేడుకలకు జిల్లాకు రావాలని ఆయన పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ రాష్ట్రపతికి ఎమ్మెల్యేను పరిచయం చేశారు.



## వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



చైల్డ్‌లైన్ 1098 భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో మండల పరిధిలోని రాచన్నగూడెం తోగు, చింతలగుంపు, తోగ్గూడెం గ్రామాల్లో 100 మంది వలస ఆదివాసీలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ 1098 జిల్లా సమన్వయకర్త రాజ్‌కుమార్ మాట్లాడుతూ చలితీవ్రత దృష్ట్యా గ్రామాల్లో ఆదివాసీలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాబిన్‌హుడ్ ఆర్మీ హైదరాబాద్ సహకారంతో రగ్గులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బషీర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కుమారుడి జన్మదిన వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు గుంట్రు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి నివాసంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే కుమారుడు మెచ్చా రఘు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం మెచ్చా రఘుకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

సీపీఐ 98వ ఆవిర్భావ వేడుకలను మండలవ్యాప్తంగా సీపీఐ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ 1925 డిసెంబర్ 26న దేశంలో ఆవిర్భవించి నేటికి 97 ఏళ్లు పూర్తిచేసుకుని 98వ సంవత్సరంలో అడుగుపెట్టిందన్నారు. సీపీఐ అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించి వేలాది ఎకరాల భూములు పేదలకు పంచి, ఇళ్లస్థలాలు ఇప్పించిన ఘనత తమ పార్టీదేనన్నారు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడే ఏకైక కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.యూసఫ్, నాయకులు నరాటి రమేష్, వీరు, జబ్బార్, ఖాసీం, ముఖేష్, నాగేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి

జూలూరుపాడు, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:



కాపు నేత వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతిని జూలూరుపాడు మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కరివారిగూడెంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళీ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించి కాపుల ఖ్యాతిని నిలబెట్టిన ఘనుడు వంగవీటి అని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపులు ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటికొండ కృష్ణారావు, ముత్తినేని రామయ్య, బొడ్డు కృష్ణయ్య, తోట శ్రీను, చౌడం నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, ముళ్లపాటి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, చలమల నరసింహారావు, పెంటికల వీరబాబు, వడ్డే వెంకటనారాయణ, ఉసికల వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటేశ్వర్లు సత్యనారాయణ, మాచినేని శేషగిరిరావులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ జిల్లా కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ నాగరాజు, కన్వీనర్ గోపిల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా జర్పుల రాజేందర్ నాయక్, కో చైర్మన్‌గా వసంతరావు, కన్వీనర్ బానోత్ రవి, కో కన్వీనర్ భూక్యా మోతిరాం, ట్రెజరర్‌గా శరత్‌బాబు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా నాగేష్, శ్రీనివాస్, నాగభూషనం, రసూల్, సర్వన్, మదు, జర్పుల రవిలతో కమిటీని ఎన్నుకున్నారు.

## పీడిత ప్రజల కోసం పోరాడే పార్టీ సీపీఐ

ఆళ్లపల్లి ప్రభాతవార్త:



పీడిత ప్రజల కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బస్టాండ్ సెంటర్ నందు మండల నాయకులు వజ్జ పగడయ్య, భగత్‌సింగ్ సెంటర్ నందు రేసు ఎల్లయ్యలు భారత కమ్యూనిస్టు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేసు ఎల్లయ్య ప్రసంగించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్ట్ కార్యకర్తలు అమరులు అసువులు బాసారని, పది లక్షలకుపైగా రైతులకు భూ పంపకాలు జరిపించిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీకే దక్కుతుందని వారు తెలిపారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.రహీం, సీపీఐ మండల నాయకులు పరమ ఇమ్మానీల్, మండలోజు ప్రశాంత్, మల్లిపెద్ది లాజర్, రేసు సూరిబాబు, దికొండ గణేష్, ఎల్లబోయిన నవీన్, పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చుంచుపల్లి, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సుమన్‌ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆపద ఉండి వచ్చిన ప్రతీ ఒక్కరి బాధ విని వారికి తగు న్యాయం జరిగే విధంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, యువత చెడుత్రోవకు అలవాటు పడకుండా క్రమశిక్షణలో ఉండేలా చేయాలని లా అండ్ ఆర్డర్ కాపాడాలని మీరు రాబోవు రోజుల్లో ఇలాంటి అనేకకమైన పదవులు అదిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, బొమ్మిడి మల్లికార్జున్, గిన్నాపు నాగేందర్, పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్, ఫక్రుద్దీన్, తెలికపల్లి రమణమూర్తి, పవన్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా జయప్రదం చేయాలి

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేయాలని పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మర్కోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోను ఏర్పాటు చేసిన సమావేశంలో కాటిబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు నడిపించాలని ఒడలంలో ఎక్కువగా మన కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అధికంగా ఉందని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు చురుకుగా పాల్గొనాలని వారు అన్నారు. రాష్ట్రంలో పనిచేసే బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేసింది లేదని అన్నారని అన్నారు. ఏజెన్నీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ గిరిజనులకు కనీసం పోడు వ్యవసాయం చేసుకోవటానికి కూడా పోడు భూములు లేకుండా చేశారని బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన కానుండి ఆదివాసీ మానవునికి భూమి లేకుండా చేసిందని ఇప్పటికైనా ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని మారుమూల గ్రామాలలో రహదారులకు మరమ్మత్తులు చేపించాలని ఇల్లు లేనటువంటి వాళ్లకు కాంగ్రెస్ అహాయంలో ఇంద్రమ్మ ఇండ్లు ఇచ్చారని ఇప్పటికే ఆ ఇండ్లే కనపడుతున్నాయి తప్ప కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ పేరిట పేద ప్రజలకు ఇండ్లు చెందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మళ్లీ మన ప్రభుత్వమే రావాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రతి ఒక్క కార్యకర్త, ప్రతి నాయకుడు చురుకుగా పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పడక సమ్మయ్య, సుతారి కృష్ణ, రైతు సమన్వయ కర్త తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి చిరంజీవి, ఇరప నాగేష్ పాల్గొన్నారు.



# ప్రారంభమైన అయ్యప్పల మండల పూజా మహోత్సవాలు



*పాల్వంచ, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సోమవారం ఆలయ పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మేలుకొలుపు, గణపతి హోమం, లక్ష్మీపతి పూజ, అభిషేకాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, కాల్వ భాస్కర్‌రావు, మేడిద సంతోష్‌గౌడ్, బండి లక్ష్మణ్, బందెల శ్రీనివాస్, మిర్యాల కమలాకర్, కనగాల రాంబాబు, సీనియర్ గురుస్వాములు శంకర్‌మణి, నాగేందర్, రెడ్డిమళ్ల పాండురంగాచారీ, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.




## టెక్నీషియన్లు, సూపర్‌వైజర్ల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ ఈఅండ్ఎం టెక్నీషియన్లు, సూపర్‌వైజర్ల సమస్యలపై యాక్టింగ్ జీఎం షాకీర్‌తో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడారు. పీవీకే 5 మైన్ టార్గెట్ చేస్తూ టెక్నీషియన్లు, సూపర్ వైజర్లను ఇబ్బందులకు గురి చేయవద్దని, సింగరేణిలో ఏ మైన్‌లో లేని నిబంధనలు కేవలం పీవీకే 5 మైన్‌లో పెట్టి ఉద్యోగుల మానసిక ప్రశాంతతకు భంగం కలిగించడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఈశ్వరయ్య, మేనేజర్ సతీస్, ఈశ్వరయ్య, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ 98వ ఆవిర్భావ వేడుకలు

*జూలూరుపాడు, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*




మండల కేంద్రమైన జూలూరుపాడులో సీపీఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ కాలనీలో పార్టీ పతాకాన్ని మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రజా ఉద్యమాలతోనే పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేందర్‌కుమార్ మాట్లాడుతూ... దున్నేవానికి భూమి కావాలని ఫ్యూడల్ వ్యవస్థను వ్యతిరేకించి పదివేల గ్రామాలకు నిజాం నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐకి ఉందని అన్నారు. దేశంలో మోడీ దేశ సంపదను పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు అప్పగించి దోచుకుంటున్నారని ప్రజా వ్యతిరేక విధానాలపై పాలకులపై పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగులమీరా, గార్లపాటి వీరభద్రం, చాంద్‌ఫాషా, ఎల్లంకి మధు, చింత స్వరాజ్‌రావు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, కొండా వీరయ్య, గుండెపిన్ని మధు, పగడాల అఖిల్, సమీర్, బరగడ రమేష్, బడుగు వీరస్వామి, కాశిమళ్ల శంకర్, బర్ల బాబురావు, కల్లోజి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన పోలీసు అభ్యర్థుల కుటుంబాలను ఆదుకోవాలి

**- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ**

*కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*




పోలీస్ అవెంట్స్‌లో చనిపోయిన ముగ్గురు అభ్యర్థుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. పోలీస్ సెలక్షన్స్‌కు వెళ్లి మృతి చెందిన అభ్యర్థులకు నివాళులర్పిస్తూ పోస్టాఫీస్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బస్టాండ్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... నాలుగేండ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల కోసం ఆగమేఘాల మీద పోలీసుల ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఇచ్చి దేశంలో ఎక్కడ లేని విధంగా రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ టార్గెట్ పెంచడం, ఈవెంట్స్ మధ్య రెస్ట్ తీసుకునేందుకు గ్యాప్ ఎక్కువగా ఇవ్వకపోవడం లాంటి కఠిన నిబంధనలు పెట్టడంతో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వ నిరంకుశ పోకడలే యువకుల మృతికి కారణమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్‌రావు, స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కోలా మల్లికా, రాణి, సునీల్‌కుమార్, జగదీష్‌లు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల ఉధృతిని పెంచుదాం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*




సబ్బండ వర్గాలకు సీపీఐ జెండా దిక్సూచి అని, సుదీర్ఘపోరాట చరిత్రలో ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే తత్వాన్ని నేర్పించి కమ్యూనిస్టు పార్టీ జెండానేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శేషగిరిభవన్‌లో పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సీపీఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు సీపీఐ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వై.శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సుజాతనగర్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*
భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 97 సంవత్సరాలు పూర్తి చేసుకొని 98వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న రజబ్‌ఆలీ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సమసమాజం కోసం సామాజిక న్యాయం కోసం పుట్టిన పార్టీ సీపీఐ అని, పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల కోసం వారి హక్కుల కోసం వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నోర ఉద్యమాలు సాగించిందని, పేద కార్మిక శ్రామిక వర్గాల కోసం నిరంతరం పాటుపడేది ఎర్రజెండాయేనని, అందరూ ఎర్రజెండా బాటలో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొమారి హన్మంతరావు, రైతుసంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మండల సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్, నిమ్మలగూడెం సర్పంచ్ బండి రమేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వీర్ల మల్లేష్, కొమారి కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, కున్సోత్ శంకర్, హర్యానాయక్, కత్తి వెంకన్న, కసనబోయిన వెంకన్న, దొడ్డ వెంకన్న, మంగ్యా, జోనబోయిన కొమరయ్య, శశికాంత్, హనుమంతరావు, మల్లేష్‌లు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలే నా ఊపిరి... ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాను: ఎడవల్లి

**- ఎడవల్లికి ఘన సన్మానం**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



ప్రజా నేత, పేద ప్రజల ఆశాజ్యోతి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకు రామవరం జెట్టి మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా తనను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నీతి నిజాయితీ, మంచివి మారుపేరు, నిగర్వి, నిస్వార్ధపరుడు, శత్రువుని సైతం ప్రేమించే మంచి మనస్సును మహారాజు, అధిష్టానం చెప్పిన ప్రతీ కార్యక్రమాన్ని తూచా తప్పకుండా చేసే వ్యక్తి ఎడవల్లి అని అన్నారు. బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, కల్లెపల్లి రాజా, అరకల కరుణాకర్, కొప్పుల రమేష్, సారంగపాణి, శనగ లక్ష్మణ్, ఫక్రుద్దీన్, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీను, కొండ వెంకన్న గౌడ్, భద్రయ్య, కృష్ణ, పూర్ణ, ఆర్.కృష్ణ, జే.అఖిల్, సంజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# పొంగులేటికి అపూర్వ ఆదరణ..

**-పలకరింపులు..**

**పరామర్శలతో పర్యటన**

*మణుగూరు రూరల్,డిసెంబర్ 26 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మణుగూరు మండలంలో ఆత్మీయ పలకరింపులు, పరామర్శలలో ప్రజల నుండి అపూర్వ ఆదరణ సొంతం చేసుకోవడమే కాకుండా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. పొంగులేటి రాకతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి పల్లెలోను ప్రజలు, గ్రామస్తులు పొంగులేటికి ఘన స్వాగతం పలికారు. జనంతో మమేకమవుతూ వారి కష్టాలను, బాధలను తెలుసుకున్నారు. కొందరు జై పొంగులేటి అంటూ నినాదాలు చేశారు. గ్రామాల్లోని ప్రజలు మాఇంటికి రండి..మా ఇంటికి రండి అంటూ పొంగులేటి శ్రీనన్నను తీసుకు వెళ్లి తమ సమస్యలను వివరించారు. తొలుత మణుగూరు మండలం



పివీ కాలనీకి చెందిన పూజారి అరుజున్‌రావు కుమార్తె నవవధూవరులను పొంగులేటి ఆశీర్వదించారు. అనంతరం బొంబాయి కాలనీ ఉప సర్పంచ్ ఎస్‌కె.బాజీ కుమార్తె కొద్ది



రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ఎట్టి బాబురావుకు యాక్సిడెంట్ కావడంతో ఆయన పరిస్థితి అడికి తెలుపుకున్నారు. కుంజా రత్తమ్మ ఇటీవల మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అలాగే మణుగూరు ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన గన్నవరపు కృష్ణ కుమార్తెకు బ్యాక్ బోన్ ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం, విప్పల సింగారం గ్రామానికి చెందిన ,పూజారి సోమయ్య, బరిగడ హేమలత, వజ్జా కుటుంబ సభు ్యలను పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. తమ పట్ల అపూర్వ ఆదరణ చూపుతున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామన్నారు. పొంగులేటి శ్రీనన్న వెంట పినపాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ముత్తినేని సుజాత, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ వినీత్**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



ఈ నెల 28వ తేదీన గౌరవ భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వెల్లడించారు. సుమారు 2 వేల మంది పుఒలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. తమకు కేటాయించిన ప్రదేశాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, రాష్ట్రపతి పర్యటనలో భాగంగా ఈ నెల 28న ఉదయం 7.30 గంటల నుంచి భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంతాల్లో వాహన రాకపోకలకు ఆంక్షలు విధించడం జరుగుతుందని, చాలాచోట్ల వాహన తనిఖీలను నిర్వహించడం ఉంటుందన్నారు. అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్స్ కూడా ఉంటాయని, పోలీసు వారికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏదైనా అత్యవసరమైతే నిరంతరం పోలీసులు అందుబాటులో ఉంటారని, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సేవలను పొందవచ్చని కోరారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:*
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా హకీంపేట ఏయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.



# పట్ట పగలూ విద్యుత్ వెలుగులు...

**-పంచాయతీల్లో అధిక కరెంటు బిల్లులకు ఇదే కారణం**

**-పంచాయతీల్లో కొరవడిన పర్యవేక్షణ**

*ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :*
ఏజెన్సీ మండలంలో మారుమూల పంచాయతీల్లో ఉదయం, సాయంత్రం తేడా లేకుండా పగటి వేళల్లో సైతం విద్యుత్ వెలుగులు దర్శనమిస్తుండటంతో ఆయా పంచాయతీల్లో అధిక కరెంటు బిల్లులు వస్తున్నాయంటే దానికి కారణం ఆ పంచాయతీల పర్యవేక్షణ లోపమే. ఏదేమైనా పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడంతో నిత్యం రాత్రి సమయాల్లోనే విద్యుత్ దీపాలు వెలిగించాల్సి ఉండగా...సమయం, సందర్భం లేకుండా పగటి సమయంలో...పట్టపగలే విద్యుత్ దీపాలు వెలిగిస్తూ లక్షల్లో కరెంటు బిల్లులు రావడానికి కారణమవుతున్నారు



సంబంధిత శాఖ అధికారులు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీలోని చింతలగుంపు, గొత్తికోయ గుంపు గ్రామాల్లో ఎలాంటి సమయం, సందర్భం లేకుండా పట్టపగలే విద్యుత్ దీపాలను వెలిగిస్తున్నారు. ఈ దృశ్యాలను 'ప్రభాతవార్త' తన కెమెరాలో బంధించింది. ఈ పంచాయతీల్లో ప్రతినెలా అధిక బిల్లులు వస్తున్నాయి. దీనికి కారణం..ఇలా పని ఉన్నా...లేకపోయినా విద్యుత్ దీపాలను వెలిగించడమేనని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీల అధికారులు దృష్టిసారించి విద్యుత్ దీపాలు రాత్రి సమయాల్లో మాత్రమే వెలిగేలా చూడాలని, దీనికి సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఉదయం సమయానికి వాటిని ఆఫ్ చేసేలా చూడాలని, అధిక కరెంటు బిల్లులు రాకుండా పంచాయతీలను కాపాడుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# అధికారుల కళ్లముందే ప్రభుత్వ భూమి కబ్జా

**- ప్రభుత్వ స్థలం లేదంటూ కార్యాలయాల మధ్యలో క్రీడా మైదానం ఏర్పాటు చేసిన అధికారులు**

*చంద్రుగొండ, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*
సాక్షాత్తు ప్రభుత్వ అధికారుల కళ్లముందే అది వారు పనిచేసే కార్యాలయం ఆనుకొని ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంది. ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం చంద్రుగొండ మండల కేంద్రంలో అసలు ప్రభుత్వ స్థలం లేనట్లుగా వారు పనిచేసే కార్యాలయం మధ్యలో ఉన్న ఐదారుకుంటల స్థలంలోనే క్రీడా మైదానం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఆటు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కళ్లముందే కబ్జా గురవుతున్నా మనకెందుకులే అన్నట్లుగా ఉండటంతో గతంలో కొందరు ఆదివాసీలు ప్రభుత్వ భూమిని స్వాధీన పర్చుకొని చుట్టూ పెన్సింగ్ వేసుకొని ఆక్రమించుకున్నారు. మిగిలిన భూములను సోమవారం కొందరు ఎప్పుడు ఈ భూమిని కొనుగోలు చేసిన మంటూ ఒక్కో కుంటకు రూ.50 వేలు పెటిన కొన్నామంటూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ ఆరా తీయగా అసలు విషయం బయటికి తెలిపారు. ఈభూమి తనదే అంటూ ఇమ్మడి రామయ్య బంజర గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత ఐదారు సంవత్సరాల క్రితమే రూ.50 వేల చొప్పున అతనికి చెల్లించి తలో రెండు నుంచి ఐదు కుంటల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి అధికారులు ఇది ప్రభుత్వ భూమి అంటూ ఈ భూమిని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కట్టాలంటూ ఈ స్థలాన్ని సర్వే చేశారు. అనంతరం వదిలేయడంతో ఎలాగూ నగదు పెట్టి కొనుగోలు చేసిన భూమిలో ప్రభుత్వం



కల్పిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఈ స్థలంలోనే కట్టించుకునేందుకు వేచిచూస్తున్నారు. ఈలోగా మండలంలోనే కొందరు ఈ స్థలంపై తమకే హక్కు ఉందంటూ భూమిని ఆక్రమించుకోవడంతో చేసేదేమీ లేక మేము కొన్న భూమిలోనే హద్దులు పాతు కుంటున్నామంటూ సమాధానం ఇచ్చారు. ఇలానే చూసుకుంటూ పోతే మరికొద్ది రోజుల్లో వారు పనిచేస్తున్న కార్యాలయంలోనే ఉన్న భూమిని సైతం ఆక్రమించుకున్న ఆశ్చర్య పోనవసరం లేదంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలు ప్రభుత్వ భూమి అయితే ఎవరు అమ్మారు... ఎలా కొన్నారు... వారికి సహకరించిన వారిని వెలుగులోకి తీసుకొచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**- కుంట రూ.50 వేలు పెట్టి కొన్నాము : బాధితుడు సైదులు**

ఈ స్థలాన్ని ఒక్కో కుంటకు రూ.50 వేలు చొప్పున కొనుగోలు చేశాం. ఈ భూమి ఈ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తమదే అంటూ ఎప్పటినుంచో తాతల తరాల నుంచి మా స్వాధీనంలో ఉన్న భూమి అంటు ఒక్కోకుంట రూ.50 వేల చొప్పున అమ్మినట్లు బాధితుడు తెలిపారు.

**- నాకు మగదిక్కు లేదు... ఉన్నదంతా ఈ భూమి కొన్నా : మహిళా బాధితురాలు జాహీద**



ఈ స్థలాన్ని గత ఐదారు సంవత్సరాల క్రితమే ఒక్కో కుంట రూ.50 వేలు చొప్పునర మా గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి కొనుగోలు చేశాం. మా ఆయన పెద్ద పది సంవత్సరాల క్రితం మరణించడంతో కుటుంబ భారం అంతా నాపై పడింది. పైసా పైసా కూడబెట్టి ఈ స్థలాన్ని కొనుగోలు చేశాను. ఈ స్థలంలోనే ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాం.




## నరసింహావతారంలో పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం నర్సింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుడిని అనేక బాధలకు గురిచేస్తున్న శిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని దరించాడు. ఈ అవతారం మిడివి స్వల్పకాలికమైన భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజ గ్రహబాధలున్న వారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తిని పొందుతున్నారని పురాణాలు చెప్తున్నాయి. నర్సింహావతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు, యాత్రికులు దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హరికథను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని తిరువీధి సేవ నిర్వహించారు. మంగళవారం స్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేదపండితులు ఎస్.కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, భరద్వాజాచార్యులు, వెంకటాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో భారత సంస్కృతిని కాపాడాలి

### -ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి మద్దతు

### -జెట్టి వెంకటరాజు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలను అధికారులు నిర్వహించడాన్ని ఏవీఎస్‌పీ, ఏఎస్‌పీ తప్పుపట్టడాన్ని భారత సంస్కృతిని కాపాడడానికి ఆ సంఘం చేస్తున్న ప్రయత్నాలకు పూర్తి మద్దతు అందిస్తామని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపకుడు జెట్టి వెంకటరాజు అన్నారు. మండల పరిధిలోని నందులచిలక గ్రామంలో ఆ సంఘ సమావేశం ఆదినారాయణ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలో భారత సంస్కృతిని పక్కన పెట్టి విదేశీ సంస్కృతిని విద్యార్థులకు నేర్పడం సరైంది కాదని, అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారత, ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి తమ సంఘం పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. నాగలక్ష్మి, అనంత్, పాల్గొన్నారు.

## బాలరాజుకు యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌నీ సోమవారం యాదవ సంఘం నాయకులు బాసిబోయిన గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. చంద్రు బాలకృష్ణ, బాసిపోయిన రవి, అబ్బులు, సంపత్, కృష్ణవంశీ పాల్గొన్నారు.

## ప్రసాద్ పథకం ద్వారా భద్రాద్రికి రూ.92 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

### -భద్రాచలం పంచాయతీని మూడు ముక్కలు చేయడాన్ని ఖండిస్తున్న

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి నివాసమునందు పాత్రికేయుల సమావేశం ముఖ్యఅతిధిగా బిజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు .. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈనెల 28వ తేదీన మన దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన ఉన్నందువల్ల గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటివరకు భద్రాచలమునకు రూ.1 కూడా ఇవ్వలేదని, కేంద్రం ప్రసాద్ పథకం ద్వారా రూ.92 కోట్లు కేటాయించిందని సీతారాములు నడయాడిన 15 ప్రాంతాలను గుర్తించి అందులో భద్రాచలానికి రూ.92కోట్లు ఇవ్వడం జరిగింది. భద్రాచలం పర్ణశాల ఆలయాల అభివృద్ధికి ఇతర పనులకు తొలి విడతగా 42 కోట్లు కేంద్రం టూరిజం శాఖ జీవో జారీ చేసినది కాటేజీలు పార్కులకు రూ.6కోట్ల 94 లక్షలు రామాలయంలో నిత్య కళ్యాణం నిర్వహించేందుకు రూపుకు ఒక కోటి 9 లక్షలు రూపాయలు, మిధున స్టేడియం రూపు పైకప్పుకు ఒక కోటి 69 లక్షలు రూపాయలు ఇతర పనులకు రెండు కోట్ల 43 లక్షలు రూపాయలు కేటాయించారు అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలాన్ని మూడు పంచాయతీలుగా తీసుకొచ్చిన 45 జీవోకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని భద్రాచలం ఒక పంచాయతీగా కొనసాగితేనే అభివృద్ధి అన్నారు. ఇప్పటికే ఐదు పంచాయతీలు ఆంధ్రలో కలవడం వలన భద్రాచలం అనేక ఇబ్బందులకు గురవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఒక గ్రామ పంచాయతీగా కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించాలని భద్రాచల అభివృద్ధికి తమ వంతుగా రూ.500 కోట్ల వరకు కేంద్రాన్ని ఒప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎక్స్ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, ఎక్స్ జడ్పిటిసి కుంజ ధర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ కో కన్వీనర్ బిట్ల గుంట్ల క్రాంతికుమార్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్, సుదర్శన్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ.కేశవ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుగ్రముచ్చు జయరాజు, దళిత మోర్చా మండల అధ్యక్షులు క్రాంతిబాబు, మండల ఉపాధ్యక్షులు కొనిజర్ల ముక్తేశ్వరరావు, గడ్డం శ్రీహరి, యాసారావు నాగమణి, బీజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఏబీవీపీ మండల కార్యదర్శి అన్నం సాయి, లక్ష్మి, ఓ.సాయి, తరుణ్, అప్పారావు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 29న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



స్థానిక రాజుపేట కాలనీలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఖమ్మంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకి కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ వస్తున్నారని, కావున పట్టణ ప్రజలు వందలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని, భద్రాచలానికి జరిగే అన్యాయాన్నివ్యతిరేకించాలని, భారత రాష్ట్రపతి రాకతో స్థానిక ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని, రాష్ట్రపతి అంటే అందరికీ గౌరవం ఉన్నదని కావున అధికారులు కూడా ఆలోచించాలని ఈ సందర్భంగా కోరారు. వార్డు కన్వీనర్ డి.లక్ష్మి, స్థానిక నాయకులు రాంబాబు, లక్ష్మీకాంతం, రామకృష్ణ, రామచంద్రరావు, నాగలక్ష్మి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలదాడిలో 15 గొర్రెలు, మేకలు మృతి

### -దిక్కుతోచని స్థితిలో ఆదివాసీ రైతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అడవిరామవరం గ్రామానికి చెందిన మడివి భీమయ్య అనే ఆదివాసీ రైతుకు చెందిన 15 గొర్రెలు, మేకలపై కుక్కలు దాడి చేయగా అవి మృతిచెందాయి. రైతు భీమయ్య తన దొడ్డిలోని గొర్రెలను ఉంచి భోజనానికి అని ఇంటికి వెళ్లి వచ్చే సరికి కుక్కల దాడిలో మేకలు మృతిచెంది ఉండడాన్ని గమనించాడు. గొర్రెలు, మేకలు పెంచుకుని జీవనం సాగిస్తున్న భీమయ్య తన జీవనాదారమైన మేకలు మృతిచెందడంతో లభోదిభోమంటున్నాడు. స్థానికులతో కలిసి సంబంధిత విషయాన్ని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే భద్రాచలం ఐటిడిఏ పీవో, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దృష్టికి తీసుకువెళ్ళి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. కుక్కల దాడిలో మేకలు మృతిచెంది ఆర్థికంగా నష్టపోయిన భీమ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద డివిజన్ నాయకుడు సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.



## యువకులు, క్రీడాకారుల మనస్సు దోచుకున్న అనంతరావు

### -విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగికి ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో యువకులు, క్రీడాకారులు మన్ననలను పొంది అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వినుకొండ అనంతరావు(బుజ్జన్న) అని పలువురు వ్యక్తలు అన్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరిచే బుజ్జన్న అనే విలవడే విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి వినికొండ అనంతరావు గత సంవత్సరం తీవ్ర అనారోగ్యంతో మృతిచెందాడు. దుమ్ముగూడెం గ్రామస్తుడైన అనంతరావు యుక్తవయస్సు నుండే క్రీడల్లో రాణించి అనేకమంది క్రీడాకారుల మన్ననలను పొందాడు. దుమ్ముగూడెం ముత్యాలమ్మవారి జాతర సమయంలో అనేక సంవత్సరాలు జాతర ఉత్సవాల్లో శాంతి కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి జాతరలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పనిచేసి తనకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాడు. ఆయన మృతిచెంది సంవత్సరం అవుతున్న సందర్భంగా దుమ్ముగూడెంలోని యువకులు, గ్రామస్తులు, క్రీడాకారులు, అనంతరావుకు నివాళులు అర్పించారు. ఆయన జ్ఞాపకార్థం క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గోర్సా అశోక్‌కుమార్, బగ్రి నర్సింహారావు, నూకా రెడ్డి, షేక్ హుస్సేన్‌అహ్మద్, మీసాల అప్పాజీ, కే.సీతారాములు, కెల్లా శేఖర్, దల్లి సతీష్‌రెడ్డి, పవన్, నరేంద్ర, లంక శివ, కనకరాజు, చిట్టిబాబు, భరత్, త్రినాధులు, తాళ్ళపూడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి మరచిన పాలకులు

### కనపడని పారిశుద్ధ్యం,పట్టించుకోని గ్రామాధికారులు

*నడికూడ,ప్రభాతవార్త:*

గత కొన్ని నెలలుగా నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా గ్రామాల్లో పారిశుద్య పనులు కూడా అలాగే ఉన్నాయి.గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నా నిదులు లేవనే సాకుతో పాలకులు గ్రామాల్లో పనులు మరిచారు.గ్రామాధికారులు కూడా పట్టించుకోవడం లేదు గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో పారి శుద్య నిర్వహణ లేక ఎక్కడి చెత్త అక్కడే కనపడుతుంది.వాడలలో రోజుల కాలంగా చెత్తా చెదారం కూరుకుపోయి ఆద్వానంగా కనపడుతున్నాయి. చెత్త సేకరణ కూడా చేయడం లేదనే ఆరోపణలు పలు గ్రామాల్లో వినబడు







తున్నాయి.సైడ్ డ్రైనేజీలు క్లీనింగ్ లేక మురుగు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి.దీంతో వాతావరణంలో వచ్చే మార్పులతో సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఉంది.విషజ్వరాలు సోకి ప్రజలు అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉంది.గ్రామాభివృద్ధి పై ఎవరి పట్టింపు లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా అరకొర పనులతో కాలం ఎల్లదీస్తున్నారు.గ్రామపంచాయతీలకు కేంద్రం నిదులు జమయినా గ్రామాల్లో పనులు కావడం లేదని గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకోవడం జరుగుతుంది.కాని చేసిన పనులకు బిల్లులు రావడం లేదని పలువురు సర్పంచ్లు మాత్రం ఆవేదన చెందుతున్నారు.అధికారులు పట్టించుకొని గ్రామాల్లో పారిశుద్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ పనులకు శ్రీకారం

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*

నిత్యం పట్టణ ప్రజలు జిల్లా కేంద్రం నుండి దూర ప్రాంతాలకు వాకింగ్ వెళ్లడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో సౌకర్యంగా ఉండేందుకుగాను మున్సిపల్ పరిధిలో 11వ వార్డు ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మున్సిపల్ సాధారణ నిధులు ఏడు లక్షల యాభై వేలతో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులకు అలాగే నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, వార్డు కౌన్సిలర్ గుగులోతు బాలు నాయక్, మా



# గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లకు రుణపడి ఉంటాను**

**కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి**

**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క**

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండల కేంద్రంలో కా ంగ్రెస్ పార్టీ ములుగు మండల 33 గ్రామాల అధ్యక్షులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి గ్రామం, జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నా యొక్క కుటుంబ సభ్యులని వారికి తాను రుణపడి ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలిపారు. ములుగు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిరంతరం పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్ర మౌళిని సీతక్క శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపలి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి , 33 మంది గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప పంబ ఆరట్టు...

### -అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మండలకేంద్రం

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో అయ్యప్ప స్వామి పంబ ఆరట్టు



కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలోని ఉత్సవ విగ్రహన్ని ఆలయం నుండి గారెపల్లి చౌరస్తా, గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర వైభవంగా సాగిం



ది. మహిళలు మంగళ హరతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించారు. అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరి నదిలో స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, ఆలయ అర్చకులు గుండూరి భానుప్రసాద్ శర్మ, శ్రీరాంభట్ల కృష్ణమోహన్ శర్మ, జీవి శాస్త్రి, ఆలయ కమిటీ ప్రతినిధులు బచ్చు ప్రకాష్, పిచార రామకృష్ణ రావు, పెండ్యాల రంజిత్ కుమార్, జక్కు మొగిలి, గురుస్వాములు పసుల రాంచంద్రం, బొమ్మ ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, బీరెల్లి అంజయ్య తదితరులు శోభయాత్రలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పుట్ట మల్లన్న జాతర

*కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌పల్లిలో సోమవారం పుట్ట మల్లన్న జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పుట్ట మల్లన్న దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. నియమ నిష్టలతో ఉండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా సబ్‌స్టేషన్‌పల్లి గ్రామం ఆధ్మాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. శివసత్తులు, లక్ష్మీదేవరలు తమ పూనకాలతో తులతూగారు. అలాగే ఆలయం ఆవరణలో మల్లన్న దేవుని పట్నాలు వేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు బోనాలెత్తుకొని ఆలయం చుట్టరు ప్రదక్షిణలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించుకున్నారు. ప్రతి సంవత్సరం పుట్ట మల్లన్న దేవుని జాతర అంగరంగ వైభవంగ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా స్వామివారిని ప్రజాప్రతినిధులు, ముఖ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం చుట్టురా చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న తినుబండరాలు, ఇతరత్రా దుకాణాలల్లో భక్తులు, చిన్నారులు వస్తువులను కొనుగోలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.



# దొడ్డు వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రజాపంథా రాస్తారోకో





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రైతులు పండించిన దొడ్డు వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఇల్లెందు మండలం కొమరారంలో కొనుగోలు సెంటర్ వద్ద రోడ్డుపై భైఠాయించి న్యూడెమోక్రసీ ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఇల్లెందు మండలంలో గల రెండు వడ్లు కొనుగోలు కేంద్రాల్లో సాదారణ రకం వడ్లను కొనుగోలు చేయకపోవడంతో నిరసన కార్యక్రమానికి దిగారు. రైతాంగం పండించిన పంటల్ని స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని, మద్దతు ధరల చట్టం వెంకటేనే పార్లమెంటులో చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి నాయిని రాజులు డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఇల్లెందు మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఇల్లెందు-గుండాల రహదారిపై కొమరారంలో రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న అధ్యక్షత వహించగా, నేతలు పాల్గొని మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను పండపిస్తే రెండు నెలలు గడిచినా ప్రభుత్వం ధర నిర్ణయించకుండా వడ్లలో సన్నాలు, దొడ్డు రకాలనే తారతమ్మాలను చూపిస్తూ కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగా రైతులు రైతు వేదిక వద్దనే వడ్లను ఆరబోసి చలిలో వణుకుతూ వడ్ల రాశుల కాడ కాపలా ఉండల్సిన దుస్థితిని ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని తక్షణమే ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరల నిర్ణయంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న మోసాల వల్ల రైతాంగం పెరిగే ధరలు పెట్టుబడి ఖర్చులు పెట్టి పండించిన పంటలతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తున్నట్లుగా ప్రకటించడమే కాకుండా సమగ్ర నిర్ణయంతో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి అధికారం ఎలా చేపట్టాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మోదీ రైతులకు మాయమాటలతో వచ్చి మోదీ ప్రభుత్వం మెడలు వంచి తీరుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఎదళ్లపల్లి సావిత్రి, మండల నాయకులు గుర్రం యాదగిరి, ఇస్లావత్ కోటేశ్, కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శ్రీరాం కోటన్న, కొమరారం సర్పంచి నాళి కృష్ణవేణి, ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పృధ్వి, వాంకుడోత్ శంకర్, ముత్తక్క, రాములు, పాషా, సమ్మన్న, దేవా, శాంతారావు, చార్లెస్, బయ్య వెంకన్న, కౌసల్య, రాంజీ, బాలు, బిచ్చ, మంగు, హచ్చ, హుస్సేన్, సీతారాం, లచ్చు, రాజాలు, రామ, రాంచంద్, సక్రాం తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ఆర్టిజన్ ఐక్య కార్యాచరణ సమితి కమిటి ఎన్నిక



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఐక్య కార్యచరణ సమితి నూతన జెఎసి కమిటిని సోమవారం ఎన్నుకున్నట్లు జెఎసి నాయకులు తెలిపారు. రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు ఈ కమిటిని ఖమ్మం జిల్లా జెఎసి ఛైర్మన్ జి.నాగరాజు,కన్వీనర్ డి. గోపి. భద్రాద్రి జిల్లా కమిటి, సంఘముల ఆధ్వర్యంలో జెఎసి నూతన కమిటిని ఏర్పాటు చేసినట్లు జెఎసి ఛైర్మన్ జర్పుల రాజేందర్‌నాయక్ తెలిపారు. జెఎసి కమిటి ఛైర్మన్ రాజేందర్‌నాయక్, కో,ఛైర్మన్ యం.వసంతరావు, కన్వీనర్‌గా బానోత్ రవి, కో కన్వీనర్‌గా మోతిరావు, టెజర్రి డి.శరత్‌బాబు,కమిటి సభ్యులుగా నాగేశ్, శ్రీనివాస్, మధు, నాగభూషణం, రసూల్, సర్వన్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా సిపిఐ 98వ ఆవిర్భావ వేడకలు

**-పట్టణంలో రెపరెపలాడిన ఎర్రజెండాలు**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
భారత దేశానికి దిక్సూచి కమ్యూనిజమేనని అంతిమ విజయం సైతం సోషలిజందేనని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కె.సారయ్య అన్నారు. సోమవారం సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని పట్టణ, మండల సమితుల ఆధ్వర్యంలో 21, 24 ఏరియాలతో పాటు పుల్లన్న స్తూపం, కాకాటి గోపయ్య, విల్‌రావునగర్, బర్లపెంట, విఠల్‌రావు భవన్ సెంట్రల్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణలు చేశారు. అదే విధంగా సాయంత్రం పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిష్టు పార్టీ 1925 డిశంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్యం కరకు జరిగిన ఉద్యమంలో కమ్యూనిష్టుల పాత్ర మరువలేనిదన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస బానిస పాలనలో నిలిగిన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కావాలని వ్యవసాయక భారత దేశంలో పరిశ్రమలు అభివృద్ధికి జరిగిన దేశవ్యాపిత పోరాటాలను సిపిఐ నడిపింది అన్నారు.





హైదరాబాద్ సంస్థానంలో నిజాంనిరంకుశ పాలనలో పెట్టిచాకిరికి, దొరల, భూస్వాముల, పటేల్, పట్వారి దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుద పోరాటానికి నాయకత్వం వహించింది సిఐపి అన్నారు. ఆ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిష్టులు ప్రాణాలర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫలితంగా 10లక్షల ఎకరాల భూమిని పెదలకు పంచింది నాలుగువేల గ్రామాలను నిజాం చెరనుంచి విముక్తి చేసిన చరిత్ర సిపిఐదే అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. భారత దేశంలో పోరాటాలకు దిక్సూచిగా సిపిఐ నిలిచిందన్నారు. అనేక పోరాటాలు బలిదానాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు జీవించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారని పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, జిల్ల కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్, కౌన్సిలర్ కుమ్మరి రవిందర్, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షఉలు గుగులోత్ కృష్ణ, దాసరి రాజారామ్, సాయిరి రాజేశ్వర్‌రావు, రామకృష్ణ, శంశ/ద్దీన్, బొల్లి కొమరయ్య, వళి, గుగ్గిల్ల కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మినారాయణ, బంటు యాదగిరి, వడ్ల శ్రీనివాస్, బి.సత్యనారాయణ, భాస్కర్, ఆలేం రాఘవేంద్రరావు, చెరుకు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ఎజెండాగా సాగుతాం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ప్రజా సమస్యలే ఎజెండగా పోరాటాల ద్వారా హక్కులు సాధించిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్ అన్నారు. సోమవారం పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పార్టీ నాయకులతో కలసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో నలుమూలల కమ్యూనిష్టు సిపిఐ పార్టీ 98 సంవత్సరాల ఘనమైన చరిత్ర సృష్టించి కార్మిక,కర్షక, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఎర్రాని జెండా వెలుగును నిలబెట్టిందని అన్నారు. సోషలిజం వైపుకు యువత అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్‌రావు,గుగులోత్ శ్రీను, తేజావత్ లక్ష్మణ్, తీరు, సతీష్, భద్రయ్య, నరేష్, మధు, రవీందర్, యువరాజు, అవంతిక, సోని, విజయలక్ష్మి, భారతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
రైతాంగం పండించిన పంటన్నింటికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను కనీసం మద్దతు ధర నిర్ణయించాలని కనీసం మద్దతు ధరల గ్యారెంటి చట్టం వెంటనే అమలు చేయాలని న్యూడెమోక్రసి జిల్లా నాయకులు డి.ప్రసాద్ సోమవారం ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 20 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్తఆంధోళనలో జిల్లా కేంద్రంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రందం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో చింత రవి, బోర్ర లక్ష్మయ్య, రామచందర్, కృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

**పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని పంకెన గ్రామానికి చెందిన యండి దస్తగిరి, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకపోడ్ గ్రామ కమిటీ ఎన్నిక

**మహాముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
నర్సింగాపూర్ గ్రామంనాయకపోడు అధ్యక్షునిగా తైనేని సారయ్య, ఉపాధ్యక్షునిగా మండపు మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రాజేందర్, సహాయ కార్యదర్శిగా కల్నేని సమ్మయ్య, కోశాధికారిగా తైనేని సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా కండెల ప్రశాంత్ ఎన్నికయ్యారు.

## ఆడోళ్లు ఆలోచనపరులైతే అందరం బాగుపడ్తాం

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్**

**పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
ప్రతి మహిళ ఓ సమ్మక్క సారక్క కావాలేనని, అయ్యా బాంచెన్ బతుకులకు స్వస్తి చెప్పాలని, ఆడోళ్లు ఆలోచనపరులైతే అందరం బాగుపడ్తాం అని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా చైతన్య సదస్సు మాసోత్సావాల్లో భాగంగా సోమవారం పలిమెల మండలకేంద్రంలో నిర్వహించిన సదస్సులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షురాళ్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముళ్ళపొదలతో దర్శనం ఇస్తున్న 'పల్లెప్రకృతి వనాలు'

## -పంచాయతీలదే ఇకపై పూర్తి బాధ్యత - అబాసుపాలవుతున్న పథకం...?

*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :*

గ్రామాలను, పల్లె ప్రాంతాలను ఆకుపచ్చవనాలతో కళ కళలాడేలా ఉంచాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బృహత్కర కార్యక్రమం ఇప్పటివరకు అబాసుపాలయ్యిందా...? అంటే నిజమే అనక తప్పదుమరి. ఎందుకంటే ప్రతి పంచాయితీలో ఒకటి లేదా రెండు చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని యుద్ధప్రాతిపదికన పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. వాటి ఆలనా పాలనా అంతా కొంతకాలం వరకు పంచాయితీ అధికారులకు అప్పగించారు. వాటికి ఆనాడు ఎంతోకొంత మహర్ధశ వెలిగిపోయింది. రాను రాను వాటి మెయింటినెన్స్‌కు తగినంతగా నిధులు సమకూర్చుకోలేక జాతీయ గ్రామీణ పథకం (ఇజియస్) కు అప్పగించడం జరిగిందని కొందరు, మాకేమీ సంబందం లేదని సంబందిత శాఖాధికారులు ఇలా అవి ముళ్ళపొదలు పెరగడానికి అనుకూలంగా మారాయి. ఇదంతా బహిరంగ రహస్యం ఐనప్పటికి ఎవరూ పట్టించుకోక పోవడంతో వాటి ఊసే ప్రభుత్వానికి పట్టలేదు. 2015 లో హరితాహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొక్కలు పెంచే విదంగా చర్యలు చేపట్టారు. ఆనాటినుండి ఇందుకోసం కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారే తప్ప ఆశించిన స్థాయిలో ఫలితాలు తిరిగి



పొందలేక పోయారనే విమర్శలు ఉన్నాయి.

**పంచాయతీ కార్యదర్శులదే ఇకపై పూర్తి భాధ్యత**

పల్లెప్రకృతి వనాల భధ్యత ఇకనుండి సంబందిత పంచాయితీ అధికారులు అంటే కార్యదర్శులకు అప్పగించినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతి రోజు ఐదు రకాల ఫోటోలను ప్రతతి పంచాయితీ లోని పల్లె ప్రకృతి వనం నుండి కార్యదర్శులు తమకు నిర్ధేశించిన ప్రత్యేక యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా పొందుపరచాల్సి ఉంటుంది. పంచాయితీలోని ప్రకృతి వనానికి సంబందించి ఎన్ని రకాల మొక్కలను కొనుగోలు చేశారో, వాటి విలువలు తెలియజేస్తూ, వాటికి అయ్యే నిర్వహణా ఖర్చుల వివరాలను తెలియజేసే పట్టికను బహరంగంగా పొందుపరచాల్సి ఉంది. ఇక నుండి పల్లె ప్రకృతి వనాలలో చెత్తమొక్కలు పెరగకుండా, ఎప్పటికప్పుడు కలుపును తొలగించడం,



అవసరమైన పండ్ల,పూల,ఔద మొక్కలను పెంచడానికి ఆసక్తి కనబరచాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**అధ్వాన్నంగా పల్లెప్రకృతి వనాలు**

ఇప్పటి వరకు మండలంలో పలుచోట్ల పలెప్రకృతి వనాల సంగతి దారుణంగా ఉంది. ఎక్కడచూసిన పొదలు, ముళ్ళ తీగలు, సరైన దారి లేక చూడటానికే గగుర్పొడిచేలాగా అవి దర్శనం ఇస్తున్నాయి. చుట్టూ ఫెన్సింగ్ సౌకర్యం లేకుండా కొన్ని చోట్ల ఉంటే మరికొన్ని చోట్ల అడుగుతీసి అడుగువేయాలంటేనే భయం వేసేలా దర్శనం ఇస్తున్నాయి. వాటికి నీరులేక ఎండి పోతున్నాయి. కనీసం వాటిని చూసే కాపరికి కూడా సక్రమంగా జీతాలు ఇవ్వని పరిస్థితి అనేక పంచాయితీలలో కనిపిస్తుంది. ఇకనుండైనా పల్లెప్రకృతి వనాలకు మహర్ధశ పట్టనుందేమో వేచి చూద్దాం మరి.




## రాష్ట్రపతికి స్వాగతం పలికిన మెచ్చా



*దమ్మపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు ప్రప్రథమంగా విచ్చేస్తున్న క్రమంలో హైద్రాబాద్‌లో స్వాగత ఏర్పాట్లు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో హైద్రాబాద్‌లోని హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సోమవారం జరిగిన స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ తదితరులు ఉన్నారు.

# దమ్మపేటలో సిపిఐ ఆవిర్భావ వేడుకలు

*దమ్మపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో సోమవారం భారత కమ్యునిష్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేసిన అనంతరం నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ పార్టీ పుట్టి నేటికి 98ఏళ్ళు అయినదని, పార్టీ కష్టజీవుల పక్షాన, కార్మికుల పక్షాన, బడుగు బలహీన వర్గాల పక్షాన అనేక పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి వేలాది ఎకరాలు పేదలకు పంచి లక్షలాది పేద ప్రజలకు ఇళ్ళు, స్థలాలను ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు. అనేక కార్మిక సంఘాలు, ప్రజా



సంఘాలను నిర్మించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని లక్షలాది మంది నాయకులను, కార్యకర్తలను తయారుచేసి నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడేది సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రజల సమస్యలు ఉన్నంత కాలం సిపిఐ పార్టీ ఉంటుందని రాబోయే కాలంలో పోరాటాలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో కూకలకుంట సత్యనారాయణ, తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, బత్తుల సాయి, దొంగ లక్ష్మినారాయణ, శాంతి, జాన్‌బీ, వీరలక్ష్మి, జానీభేగం, నల్ల ప్రసాద్, వెంకటేశు, శ్రీను, నాగమణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు గాను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్దంగా ఉండాలని మండల దేశం నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం జరిగిన సమావేశంలో దేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఒక్కసారి ఆలోచన చేయాలని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు చేస్తున్న విమర్శలను పసుపు సైనికులు మాటకు మాట చెప్పి తిప్పి కొట్టాలన్నారు. పార్టీ కేడర్ చెక్కు చెదరకుండా ఉందని దీనిని కాపాడుకునేందుకు నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర విశేషంగా కృషిచేస్తూ పార్టీని నడుపుతున్నారన్నారు. ఎవరైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడితే వారికి తగిన మూల్యం చెల్లించేటట్లుగా పార్టీ క్యాడర్ సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, తుమ్మల నాగేశ్వరావు, సాయిల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న భద్రాద్రి జిల్లా డిపిఆర్ఓ శీలం



*కల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

భద్రాద్రి కొత్తగూడెం (డిపిఆర్ఓ) శీలం శ్రీనివాసరావు ప్రతి సంవత్సరం చదువుకునే విద్యార్ధులకు ఆర్ధిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ఈ సంవత్సరం కూడా కొత్తగూడెం గవర్నమెంట్ కాలేజిలో ఎంబిబిఎస్ సీటు సాధించిన మేకల సాయి సురేంద్ర తన పుస్తకాల కొరకు రూ. 6 వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. సోమవారం సాయంత్రం అంబేద్కర్ నగర్‌లో ఉబ్బన బాబూరావు, ఉబ్బన నాగరాజు, మూతమాల సురేష్, ఉబ్బన పుల్లారావు, జల్ది రామకృష్ణ నివాసం నందు నగదు అందజేశారు. సహాయాన్ని అందించిన శీలం శ్రీనివాసరావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా కష్టపడి చదువుకునే వారికి తన వంతు సహాయం, ప్రతి సంవత్సరం ఇస్తానని తెలిపారు. శీలం శ్రీనివాసరావు దాతృత్వ స్వభావానికి అంబేద్కర్ నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు సయ్యద్ సలీం పేర్కొన్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని మియాజానీ భవన్ వద్ద సయ్యద్ సలీం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఖాన్‌పూర్‌లో పార్టీ ఆవిర్భవించిందని అప్పటి నుండి ఇప్పటి వరకూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ఆ రోజుల్లో పార్లమెంట్ ఎలక్షన్‌లో నెహ్రూ పోటీ చేస్తున్న తరుణంలో వేరొక నియోజకవర్గం నుండి రావి నారాయణరెడ్డి సిపిఐ పార్టీ నుండి పోటీచేశారని కాని నెహ్రూ కంటే ఆయన ఎక్కువ ఓట్లతో గెలిచారని అన్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నెహ్రూ ప్రారంభించవలసిన ఉండగా ప్రజాదరణ కలిగిన నారాయణరెడ్డి ప్రారంభిస్తే బాగుంటుందని తెలియజేశారని అంతటి ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐ పార్టీ ఎంతోమంది పేదలకు లబ్దిచేకూర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, టి సత్యనారాయణ, సయ్యద్ రఫీ, మున్నా, అనిల్, ఎస్‌కె రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

## మావోల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

## డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి

*పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

మావోల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పలిమెల మండలకేంద్రంలో గల పలిమెల పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. డిఎస్‌పికి పుష్పగుచ్ఛంతో పలిమెల ఎస్ఐ అరుణ్ స్వాగతించారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. తీవ్రవాద, మావోల ధృక్కోణంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కారం చూపాలని తెలిపారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో డిఎస్‌పి ఎస్ఐతో కలిసి మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిబ్బంది ఉన్నారు.

# పేదవాడి సమస్యలు పట్టించుకునేదే కమ్యూనిస్టులు

**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 26**

పేదవాడి సమస్యలను పట్టించుకుని పరిష్కరించే క్రమంలో పోరాటాలు చేయడమే తమ సిద్ధాంతమని సిపిఐ నాయకులు బానోతు బిచ్చా నాయక్, మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అన్నారు కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి ఆద్వర్యంలో 98వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జెండావిష్కరణ చేసారు. కారేపల్లి, ఉసిరికాయలపల్లి, సీతారాంపరం, మదారం, లింగంబంజర చీమలపాడు బాజుమల్లాయిగూడంలలో ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కారేపల్లిలో జరిగిన కార్యక్రమంలో వారు మాటాడుతూ 1925లో కానూ ్రరలో బారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఇప్పటివరకు పీడిత ప్రజల కోసం పోరాటం సాగిస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో కన్నీళ్లు, ఆకలి ఉన్నన్ని రోజులు వామపక్ష పార్టీలు ఉంటాయని చెప్పారు. కాంగ్రెస్ తరువాత సిపిఐకే సుదీర్గ చరిత్ర ఉందని, దున్నే వాడిదే భూ పోరాటం చేసింది సిపిఐయేనని చెప్పారు. పార్లమెంటరీ వ్యవస్తలో గెలుపోటములు సహజమని ఆదానీ, అంబానీ కోసమే ప్రదాని మోడీ కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకవచ్చారని చెప్పారు ఈ కార్యక్రమంలో చింతల హన్మంతు, సావిత్రీ,బోళ వీరలక్ష్మి,నాగవెల్లి సుధాకర , మైపా నరసయ్య, చెరుకూరి నరసయ్య, తురక మల్లేష్ ,నాగులు,వెంకన్న, ఆదిలక్ష్మి, బావ్‌సింగ్,మాంగు, రవి, ఉంగరాల సుధాకర్, వేల్పుల ధనరాజ, కీష్ణ, ధనమ్మ, బట్టు సంగయ్య, మల్సూరు, భూషయ్య బ్రహ్మయ్య పాల్గొన్నారు






## బాధిత కుటుంబాలకు మాజీ ఎంఎల్ఏ పరామర్శ



**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 26**

సింగరేణి మండలంలో సోమవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బాదిత కుటుంబాలను పరామర్శించారు. మాణిక్యారంలో దంతోజు అమృతమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయ పూజారి తల్లి సూర్యకాంతమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబసభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో అనుమకొండ రమేష్, జడ్పిటిసి వాంకుడోతు జగన్, మండల సర్పంచ్‌ల సంఘ అద్యక్షులు భూక్యా రంగారావు, బద్దూలాల్, చందు, ఈదర కోటేశ్వరరావు, డంకెన రవీందర్, జమామసీదు కమిటి అధ్యక్షులు ఎస్‌కె గౌసుద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



**వైరా,డిశెంబర్26,ప్రభాతవార్త:**

వైరాతో పాటు మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి యామాల గోపాలరావు సిపిఐ నాయకులతో కలిసి పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా యామాల గోపాలరావు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఎనలేని పోరాటాలను సిపిఐ పార్టీ చేసి ప్రజలకు అండగా నిలిచిందని, ప్రజా ఉద్యమాలే ధ్యేయంగా సమస్యలు పరిష్కరించే వరకు నిరంతరం పార్టీ పోరాటం చేసిందన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో మరింత సమస్యలపై ఉద్యమాటు చేపట్టం జరుగుతుందనానరు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, శివరామకృష్ణ, గంగాధర్, కొండా రామక్రిష్ణ, కొండా, షేక్ షరీఫ్, వెంకట్, కోటా నాగేశ్వరరావు, ఆళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెబ్బవరంలో వంగవీటి వర్ధంతి



**వైరారూరల్,డిశెంబర్26,ప్రభాతవార్త:**

వైరా మండలం రెబ్బవరం గ్రామంలొఓ బడుగు, బలహీన వర్గాల ఆశాజోనయతి వంగవీటి రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో డాక్టర్ పారా ఉదయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ సాదం రామారావు గ్రామ ప్రజలతో కలిసి రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా మరణించి 34 సంవత్సరాలు అయినప్పటికీ నేటికి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అనాననరు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అమరణ నిరహార దీక్ష చేస్తూ ప్రాణాలను దుండగుల చేతిలో వదిలిపెట్టారని, నేటి తరం రంగాను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా నాగరాజు, గుత్తా రామారావు, బత్తుల శ్రీనివాసరావు, గుత్తా నాగేంద్రబాబు, రమణకుమార్, సురేష్, షిరిడి, పృద్వీ, రాకేష్, దత్తాబి, రాజేష్, ధర్మపురి శ్రీనివాసరావు, ఆకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 26**

సింగరేణి మండలం తొడిదలగూడెం పంచాయతీ పంతులునాయక్ తండాకు చెందిన కేలోతు రామ్మహనరావు మృతి చెందడంతో సోమవారం దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి బిఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ కారక్రమంలో కారేపల్లి ఎస్ఐ పి రామారావు, సర్పంచ్ బానోతు కుమార , నాయకులు రంగ్యా, లక్‌పతి,మాన్‌సింగ , రాందాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాములునాయక్



**వైరా,డిశెంబర్26,ప్రభాతవార్త:**

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్మ సోమవారం శీతాకాల విడిదికి హైదారబాద్ వచ్చిన సందర్భంగా వ ఐరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్ముకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన ద్రౌపదిముర్మ్మ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం సీతారామ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక దర్శనం చేసుకోనున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు



**వైరా,డిశెంబర్26,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో డయాబెటిక్ పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ డయాబెటిక్ పరీక్షలను ఆ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాసరావు ప్రారంభించారు. పలువురికి పరీక్షలు నిర్వహించి షుగర్ ఉన్నవారికి మందులు అందించడంతో పాటు పలు సూచనలు చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు నిర్వహిస్తారు, బత్తుల గీత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఉపేందర్‌రావు, పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కోటేశ్వరికి నివాళులు అర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**వైరా,డిశెంబర్26,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో గల తమ్మారపు కోటేశ్వరి దశదిన కర్మకు వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు షేక్ అంజాద్ పాషా, రేచర్ల శ్రీకాంత్, బడిశా రవి, రాము, హైమాత్, నాగేశ్వరరావు, రాజా, ప్రశాంత్, తోట సైదులుచ, సాయి, తూనాటి సత్యం పాల్గొన్నారు.

## దివ్యాంగుల మండల అధ్యక్షునిగా బొబ్బిలి రాజు

**మహముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన దివ్యాంగ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన నీలాంబరం హజరై బొబ్బిలి రాజు గౌడ్‌ను మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఉన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొండపర్తి తిరుపతి, దామెరకుంట వెంకటేష్, ప్రచార కమిటీగా బందం పుల్లయ్య, కోశాధికారిగా రేగ రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంశెట్టి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి సొన్నాయిలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్హార్‌లో ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు

**మల్హర్‌రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు(సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలకేంద్రమైన తాడిచర్లలో మండల సిపిఐ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు.




# నత్త నడక నడుస్తున్న జీపీ సొసైటీ బిల్డింగ్‌లు

## ఫిల్లర్ల వద్ద ఆగిన బిల్డిగ్స్...

## పట్టించుకోని సింగరేణి అధికారులు





__సత్తుపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త:__

సింగరేణి ప్రభావిత గ్రామాలలో ప్రజావసరాల కోస సంస్థ నిధులు వెచ్చిస్తున్నప్పటికీ సబంధిత అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో గుత్తేదారు ఇష్టానుశారంగా వ్యవహరిస్తుండటంతో అట్టి పనులు పూర్తి కాకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో సింగరేణి సేఫ్ నిధులతో గత ఏడాది క్రితం గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 40 లక్షలు కేటాయించింది. అలాగే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) దాదాపు రూ. 40 లక్షల చొప్పున నిధుల కేటాయించగా, ఇట్టి రెండు బిల్గింగ్‌ల నిర్మాణాలు దాదాపు ఏడాది క్రిత పనులు ప్రారంభించారు. పునాదుల కోసం గోతులు తవ్వి సిమెంటు, స్టీలు సింగరేణిలో సరఫరాలేదని ఆనాడు గుత్తేదారు 6 నెలల క్రితం అవి పూడ్చలేదు. పలు సార్లు ఆ గోతుల్లో పగలు, రాత్రులు పశువులు, పిల్లలు, మనుషులు పడుతున్నారని ప్రభాత వార్త ప్రచురించడం జరిగింది. ఎట్టకేలకు గోతులు పూడ్చి పనాదులలో పిల్లర్లు నిలబెట్టారు. ఈ ఫిల్లర్లు నిలబెట్టి దాదాపు 3 నెలలు పైగా అవుతున్నా పనులు కదిలిన పాపాన పోవడంలేదని, సంబంధిత సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పురాతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ బిల్డింగ్, పీఏసీఎస్ (సొసైటీ)బిల్డింగ్‌లు శిథిలావస్థకు చేరడంతో వర్షాల సమయంలో కురుస్తూ స్లాబ్ పెచ్చికలు ఊడుతున్న మూలంగా పై ల్డింగ్‌లలో విధులు నిర్వహించడం భయంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి గ్రామస్థులు పలు మార్లు తీసుకెళ్లగా, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే సండ్ర సింగరేణి సీఎండీ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లి పై రెండు బిల్డింగ్‌లు మంజూరు చేయించి నిర్మాణాల కోసం దాదాపు రూ. 80 లక్షల మేర నిధులు విడుదల చేయించారు. గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట పడి బిల్డింగ్ నిర్మాణాలకు కావాల్సిన నిధులు మంజూరు చేయించుకున్నప్పటికీ పై భవనాల నిర్మాణాలు మాత్రం వేగవంతంగా నడవక నత్తనడకన పనులు జరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణాలపై సంబంధిత సింగరేణి అధికారులు పట్టించుకోకపోడం వల్లే గుత్తేదారు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు.

**సొసైటీ అధ్యక్షులు, జీపీ ఉప సర్పంచ్ :**

ఉన్న బిల్డింగ్‌లు పడేసి కొత్త బిల్డింగ్‌లలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చనే ఆశతో ఎదురు చూస్తుంటే గుత్తేదారు నిర్లక్ష్యం మూలంగా నిర్మాణాలు నెలల తరబడి చేస్తూ ఫెండింగ్‌లో పెడుతున్నారని, ఇలా అయితే ఈ భవనాలు ఎప్పటికి పూర్తవుతాయనే ఆందోళనగా ఉందని కిష్టారం పీఏసీఎస్ అధ్యక్షులు మామిళ్ల కృష్ణయ్య, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్‌లు ప్రభాత వార్తకు తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు జోక్యం చేసుకొని పై బిల్డింగ్‌ల నిర్మాణాలు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

# తపాలా శాఖలో పొదుపు పథకాలపై ప్రజలకు సమాచారం



__సత్తుపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త:__

మర్లపాడు గ్రామంలోని సాయిబాబా ఆలయంలో జరిగిన 26వ వార్షికోత్సవ వేడుకలలో తపాలాశాఖ సత్తుపల్లి సబ్ డివిజన్ వారు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులకు తపాలా శాఖలోని వివిధ రకాల పొదుపు పథకాలలో సేవింగ్స్ బ్యాంక్, రికవరింగ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన టై డిపాజిట్ మరియు ఇన్సూరెన్స్ పథకాలైన తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత భీమా గురించి అవగాహన కల్పించారు. వీటితో పాటు ఐపీపీబీకి సంబంధించిన ఆధార్ ద్వారాఆ పేమెంట్స్ రూ. 399 తో 10 లక్షల ప్రమాద భీమా , 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదు, ఆఆర్ కి మొబైల్ లింకింగ్ వంటి సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ , మెయిల్ ఓవరీస్, ఐపీపీబీ స్టాఫ్, బిపిఎంలు పాల్గొన్నారు. ప్రజలు ఇటువంటి సేవల కోసం దగ్గరిలో ఉన్న పోస్టాఫీస్ కార్యాలయాల నుంచి పొందాలని తెలియజేశారు.

## రాష్ట్రపతి ముర్మును కలిసిన ఎమ్మెల్యే సండ్ర



__సత్తుపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త:__

తెలంగాణ రాష్ట్రంలో వివిధ పుణ్య క్షేత్రాలను దర్శించుకొని శీతాకాలపు విడిది చేయడానికి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు సోమవారం ప్రత్యేక విమానంలో వచ్చిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మర్యాధపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. వీరితో పాటు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, అశ్వారావుపేట, పినపాక ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, రేగా కాంతారావు, ఉన్నారు.

## ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్‌కు బాలచందర్ విరాళం

__కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త__

కాటారం లోని గారెపల్లికి చెందిన వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు సామ బాలచందర్ ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్‌కు రూ.2వేల విరాళం అందజేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మెండ మల్లయ్య బాలచందర్‌కు మెమెంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇలాంటి మంచి మనసున్న వారు దాతలు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు.

## ఘనంగా వంగవీటి వర్ధంతి



__సత్తుపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:__

బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా వర్దంతిని సత్తుపల్లి నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మాధురి మధు, పట్టణ కో ఆర్డినేటర్ రామిశెట్టి కృష్ణల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా వంగవీటి మోహన్‌రంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగవీటి ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు. అలాగే సీనినటుడు కైకాల సత్యనారాయణ అకాల మృతిపట్ల కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నటువంటి రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఆళ్ల న రేష్, ముదిగొండ కిరణ్ కుమార్, రంగిశెట్టి చంటి, మొక్కా శ్రీనివాస్, రాజేష్, మండా శ్రావణ్ కుమార్, ఆది మూలం మణికంకర, కటకల నాగరాజు, పవణ్, జీవన్ తదితరులున్నారు.

## ప్రకృతి హరిత దీక్షలో మామిడి మొక్క నాటిన ఎంవిఐ

__పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త__



సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, టిజిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లయన్ సంగం వెంకట పుల్లయ్య చేపట్టిన ప్రకృతి హరిత దీక్షలో భాగంగా 89వ రోజు సోమవారం మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా చెట్లను పెంచడం వలన భవిష్యత్ తరాల వారికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక శాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.పుల్లయ్య, రిటైర్డ్ టీచర్ పగిడిపల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## తోట కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల



__పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త__

టేకులపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఐఆర్ఎస్ అధికారి తోట సుబ్రహ్మణ్యం మాతృమూర్తి తోట మంగమ్మ దశ దిన కర్మకు సోమవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర రవికుమార్, ఉప సర్పంచ్ దండె ఏడుకొండలు, చింతనిప్పు సత్యం, మోరంపూడి బాబూరావు, కోమటి నరసింహారావు, మార్త పున్నయ్య, మార్త నాగరాజు, సోము కృష్ణమాచారి, గాయం కనకయ్య, గౌర ప్రసాద్, వార్డు మెంబర్ చావల వెంకటేశ్వర్లు, కోట ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం వెంకట రాములు, చావల ప్రభాకర్, మరకాల మెష, పాల్గొన్నారు.

## కృష్ణయ్య కుటుంబాన్నిపరామర్శించిన తుమ్మల



__సత్తుపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త:__

సత్తుపల్లి సొసైటీ అధ్యక్షులు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృష్ణయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుమ్మల వెంట డా. కూసంపూడి నర్సింహారావు, 3వ వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కొల్లి నర్సింహారావు,తుంబూరు మాజీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, జైలర్ నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

## ఘనంగా మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

__కల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త__

మండల పరిధిలోని ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్ వద్ద కొలువైయున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిపారు. ఆలయ ధర్మకర్త మేచర్ల నాగమల్లేశ్వరరావు, మరియమ్మ దంపతులు, వారి కుమార్తెలు జగిత్యాల జిల్లా మెట్టుపల్లి ఎక్సైజ్ సీఐ మేచర్ల రాధా, చెల్లి రుక్మిణి, తమ్ముడు నాగరాజు, వారి పిల్లలు, కుటుంబ సభ్యులు పుత్రేల అమ్మవారి అనుగ్రహంతో 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని గత సంవత్సరం ఆలయ ప్రతిష్ఠ నిర్వహించి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా సోమవారం ఉదయం గణపతి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. మేళతాళాల నడుమ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు. అనంతరం అన్నదానం చేశారు.

## సిపిఐ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సిపిఐ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు పిలుపు నిచ్చారు. సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం నేలకొండపల్లి నందు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కర్నాటి భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణయ్య భవనం పైన సిపిఐ పార్టీ జండాను మండల పార్టీ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేలకొండపల్లి మండల సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు కర్నాటి నళినీరాణి, చెన్నబోయిన మల్లయ్య, షేక్.ఇమామ్, చెన్నబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 189 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామ పంచాయితీలో గల 189 సర్వే నెంబరులో ఉన్న ప్రభ/త్వ భూమిలో తిరుమలాయపాలెం మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు కేటాయించాలని టీజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమితులైన పసలాది సత్యనారాయణ కోరారు. ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన ఖమ్మం జిల్లా టీజెఎఫ్ నూతన కమిటీ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తిరుమలాయపాలెం మండలంలో 26 సంవత్సరాలు సుదీర్ఘంగా పత్రికా రంగంలో వివిద పత్రికల్లో పని చేసిన పిండిప్రోలు గ్రామానికి చెందిన పసలాది సత్య నారయణ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు. నా మీద ఎంతో నమ్మకంతో సహాయ కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు పసలాది . అనునిత్యం సంఘ అభివృద్ధికి కృషి చేస్తనని జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య ఇళ్ళ స్దలాలు మండలంలోని మహ్మదాపురం గ్రామ పంచాయితీ పరిధిలో ఖమ్మం గరంగల్ జాతీయ రహదారి వెంబడి ఉన్న 189 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు కేటాయించేందుకు స్దానిక నెమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు. ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఆర్దిక సాయం అందిస్తూ నియోజవకర్గ ప్రజల మన్ననలు పొందిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఎప్పటినుండో ఎదురుచూస్తున్న ఇళ్ళ స్దలాలను ఇప్పించేందుకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కృషి చేయాలని కోరారు. ఈ సందర్బంగా టీజెఎఫన జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సత్యనారాయణను తిరుమలాయపాలెం జర్నలిస్టులతో పాటు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు ఆయనకి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## ఏపీజీవీబీ బ్యాంక్ నందు జీవనజ్యోతి బీమా చెక్కు పంపిణీ

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన కొండ్రు వెంకన్న ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మరణించగా సుబ్లేడ్ గ్రామీణ వికాస బ్యాంకులో ప్రదానమంత్రి జీవనజ్యోతి పథకంలో చేరినందుకు ౧ రూ. 2లక్షల భీమా చెక్కుని అతని భార్య కొండ్రు నాగవ ్మకి బ్యాంక్ మేనేజర్ అన్వేష్‌కుమార్ సోమవారం సుబ్లేడు బ్యాంకులో అందించారు.



బ్యాంకు పరిధిలో ఈ ఒక్క నెలలోనే మహ్మదాపురం, హస్నాబాద్, రఘునాథపాలెం గ్రామాలలకు చెందిన ఖాతాదారులు ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమాలో చేరిన వారు వివిధ కారణాలతో మృతిచెందగా వారికి రూ. 2లక్షల భీమా చెక్కును అందించామని బ్యాంకు మేనేజర్ అన్వేష్ తెలిపారు. బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్న వారు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాలో అర్హత కలిగిన ప్రతి ఖాదాదారుడు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శశి, లాల్ బహుదూర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీతక్క దృష్టికి హైలెవల్ బ్రిడ్జినిర్మాణ సమస్య

### -అఖిలపక్షం ఆద్వర్యంలో వినతి

*గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:*

పాఖాల యేటిపై సక్రమైన రహదారి మార్గం లేక రెండు పంచాయితీలకు చెందిన గ్రామాల ప్రజలు యేండ్లతరబడి అనేక అవస్థలు పడుతు ప్రమాదాల భారిన పడుతు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రభుత్వాలు పట్టించుకున్న పాపానపోవడం లేదని శాసనసభ సమావేశాలలో పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణసమస్యను గళం వినిపించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కారం కోసం కృషి చేయాలని అఖిలపక్షం బ్రిడ్జినిర్మాణ సాధన కమిటి ములుగు ఎమ్మెల్యేను కోరారు. సోమవారం స్థానికంగా నూతనంగా నిర్మాణం చేపట్టిన కొమరంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వచ్చిన సీతక్కను అఖిలపక్షం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి వినతి పత్రం అందించి కోరారు. అనంతరం రాంపురం సమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాంను మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి



సుజాత రామారావు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, కాంగ్రేస్‌పార్టి నాయకు లతో కలిసి సీతక్క సందర్శించి పరిశీలించారు. వర్షాకాలంలో కురిసి వర్షాలకు యేటి వరదలతో చెక్‌డ్యాం మీదుగా ప్రవహించడంతో మూడునె లలు గార్ల పట్టణానికి రవాణసౌకర్యాలు నిలిచి పోయి గ్రామస్తులు అనేక అవస్థలు, అత్యవసర పరిస్థితులు ఏర్పడి ఎన్నోఇబ్బందులను ఎర్కొంటున్నారని ఆమేకు వివరించారు. ఆమే సానుకూలంగా స్పందించి ఇక్కడి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిఎం దృష్టికి తీసుకెళ్ళి హైలెవల్ బ్రిడ్జి నిర్మా ణంకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, గుండావెంక టరెడ్డి, బాబురావు, కందునూరి ఈశ్వరలింగం, ఏసుమల్ల రాజశేఖర్, జగదీష్, తదితరులున్నారు.




## రామయ్య సేవలు చిరస్మరణీయం



*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోధుడు నెల్లూరి రామయ్య సేవలు చిరస్మరణీయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం చెన్నారం గ్రామం నందు స్వర్గీయ నెల్లూరి రామయ్య దశదిన కార్యక్రమం జరిగింది. నెల్లూరి రామయ్య చిత్రపటం వద్ద ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, మృతుడు రామయ్య కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాదు, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, ముదిగొండ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ పోట్ల ప్రసాదు, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, సూరపనేని రామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, కడియాల శ్రీనివాసరావు, చీకటి రాంబాబు, మంకెన వెంకటేశ్వరరావు, తలశిల గోపాలరావు, పాల్వంచ రాజేష్, వివిద రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే, చెన్నారం గ్రామంకు చెందిన టిఆర్ఎస్ నాయకుడు మంకెన వెంకటేశ్వరరావు స్వగృహన్ని ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావుసందర్శించి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ తోటకూరి పుల్లయ్య, రైతులు మంకెన రామకృష్ణ, పుసులూరి రామారావు, మంకెన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందరావు వర్ధంతి వేడుకలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

ముజ్జుగూడెం గ్రామంకు చెందిన కాంగ్రేస్ నాయకుడు బొడ్డు ఆనందరావు పద్దెనిమిదవ వర్ధంతి వేడుకలు కుటు ంబ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ బొడ్డు ఆనందరావు స్మారక స్థూపం వద్ద గల చిత్రపటంకు ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి మెంబర్ ఎస్‌కే.ఖాజామెయినుద్దీన్, గ్రామ పెద్దలు బొడ్డు శ్రీను, బాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పదవి కోసం పలువురు ప్రయత్నాలు

*భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ పదవి కోసం రోజు రోజుకు పోటీ పెరుగుతున్నది. అట్టి పదవి నాకు అంటే నాకు వస్తుందంటూ కొంత మంది నాయకులు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ప్రచారం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా ఏకతాటి మీద గల నాయకులు, కార్యకర్తలు వైస్ ప్రసిడెంట్ విషయంలో చీలికలుగా మారి వారి వారి నాయకుల కోసం రోజు చర్చించుకోవటం సాగుతున్నది. భూపాలపల్లి వైస్ పదవికి నేనంటే నేను అంటూ అర్హత కలిగిన వాడినని తమ క్యాడర్ వద్ద చర్చించుకోవటం గత 10 రోజులుగా నడుస్తున్న వ్యవహారం. వైస్ ప్రసిడెంట్ పదవి కోసం కొంత మంది నాయకులు గనుల వద్ద కార్మికులను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరి కొందరు తమ పదవి కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటూ తమకు వచ్చేలా చూడాలని వారి గాడ్‌ఫాదర్‌ల వద్ద విన్నపాలు చేసుకుంటున్నారు. మరి కొందరు పార్టీ, యూనియన్ కోసం క్రీయాశీలకంగా పనిచేస్తున్నందున తనకు ఆ పదవి వస్తుందని భావిస్తున్నారు. వైస్ ప్రసిడెంట్ పదవి నాకు అంటే నాకు వస్తుందని, నాకు మాత్రమే యూనియన్‌ను నడిపే సత్తా ఉందని పేర్కొంటూ అప్పుడే పైరవీల జోరు సాగిస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో గనులు, డిపార్ట్‌మెంట్‌లు, కార్మిక వాడలు, నలుగురు కార్మికులు ఒక్క చోట ఉన్న ప్రదేశంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జోరుగా సాగుతున్నది. అంతటితో ఆగకుండా కొంత మంది కులాల సమీకరణతో మాకు అంటే మాకు పదవిని కేటాయిస్తే రానున్న రోజులలో భూపాలపల్లి ఏరియాను దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ విషయంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

పలు గ్రూప్‌లలో పోస్టింగ్‌లు పెడుతూ తమకు అంటే తమకు అని తమకు తామే పదవి వస్తుందని భ్రాంతి పడుతున్నారు. మరి కొంత మంది మరో మాజీ వైస్ ప్రసిడెంట్‌కు పదవి ఇవ్వాలని మద్దతు కూడబెడుతున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో కొక్కుల తిరుపతి కొనసాగగా డిసెంబర్ మొదటి వారంలో అనారోగ్యంతో మృతి చెందగా అట్టి పోస్టు ఖాళీ అయింది. పోస్టు ఖాళీ అయి కొద్ది రోజులు గడిచినప్పటికి పదవిపై ఆశలు పెట్టుకున్న వారంతా అట్టి పదవిని సొంతం చేసుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. కొక్కుల తిరుపతి మరణానంతరం ఖాళీ అయిన పదవిని యూనియన్‌కు చెందిన అధిష్టానంతో పాటు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సలహా మేరకు నియామకం జరిగే అవకాశముంది. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎంఎల్ఏ టీబీజీకేఎస్ బ్రాంచీ కమిటీలో ఎటువంటి చీలికలు రాకుండా ఉండటం కోసం కొంత మందితో కమిటీని వేసినట్లు ప్రచారం సాగుతున్నది. అయినప్పటికి పదవి కోసం ఆశ పడుతున్న వారంతా ఎవరికి వారే తమ ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా రత్నం సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మాజీ వైస్ ప్రసిడెంట్‌గా కొనసాగిన బడితెల సమ్మయ్య, సీనియర్ నాయకుడు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య పేర్లు వినపడుతున్నాయి. అదే విధంగా ఎస్సీ వర్గానికి చెందిన గొడిప చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్టీ వర్గం నుండి ప్రేంసింగ్ పేర్లు ఉపాధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు కార్మిక వర్గాల నుండి విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా మాజీ వైస్ ప్రసిడెంట్‌గా గతంలో పనిచేసిన బడితెల సమ్మయ్య గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ, యూనియన్ ఆవిర్భావం నుండి క్రీయాశీలకంగా పనిచేయటంతో పాటు ఎటు వంటి స్వార్ధం లేకుండా పనిచేశానని, పార్టీలో 2001 నుండి, యూనియన్‌లో 2003 నుండి పనిచేసి గనుల వద్ద టీబీజీకేఎస్ జండాలను రెపరెపలాడించానని, గతంలో వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన అనుభవంను యూనియన్ పరిగణలోకి తీసుకుంటుందని భరోసాగా ఉన్నారు. కేంద్ర కమిటీ నాయకుడు ఏబూసి ఆగయ్య సైతం పదవిని ఆశిస్తుండగా తెలంగాణ ఉద్యమంతో పాటు ట్రేడ్ యూనియన్‌లో పనిచేసిన అనుభవంను యూనియన్ పరిశీలించాలని కోరుతున్నారు. ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు కాంగ్రేస్ నుండి టిఆర్ఎస్, టీబీజీకేఎస్‌లో చేరిన రత్నం సమ్మిరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డిలు చేరగా వారు సైతం ఎంఎల్ఏ నుండి వచ్చే ప్రకటన కోసం వేచి చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గంకు చెందిన వారు వారి పదవి కోసం వారి పోరాటం సాగిస్తున్నారు. పార్టీ, యూనియన్‌కు చెందిన వారిని కలుస్తూ తమ వర్గంకు కేటాయించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా స్ధానిక ఎంఎల్ఏ మాత్రం ఆరుగురితో కమిటీని వేయనున్నట్లు ఆదివారం విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. మరి కొద్ది రోజులలో ఈ సమస్యకు ఫుల్‌స్టాఫ్ పడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.